RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక


సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 285 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 25, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## మార్చి 12న అమిత్ షా పర్యటన

**ఏదో ఒక జిల్లాలో సభ నిర్వహణకు బిజెపి ప్లాన్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన దాదాపు ఖరారయ్యింది. అమిత్ షా మార్చి 12 న తెలంగాణ పర్యటించనున్నారు. అధికారిక కార్యక్రమాల్లో భాగంగా అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నట్లు బిజేపీ నేతలు తెలిపారు. అదే రోజు రాష్ట్రంలో ఏదో ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో బహిరంగ సభ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో స్టేట్ బీజేపీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే దిశగా అమిత్ షా పర్యటన సాగనుంది. నియోజకవర్గాల్లోని పార్టీ నేతలతో సమావేశమై దిశానిర్దేశర చేయనున్నారు.

వచ్చే ఎన్నికల్లో అమలుచేసే వ్యూహాల గురించి చర్చలు జరుగుతాయి. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో నేతల దగ్గర ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నారు.

## ఏడేళ్లలో 25వేల కోట్ల పెట్టుబడులు రాక

### లైఫ్‌సైన్సెస్ రంగానికి ప్రపంచ హబ్‌గా హైదరాబాద్

- నగరంలో ప్రపంచంలో పెద్దదైన ఫార్మాసిటీ నిర్మాణం
- తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగం మరింత బలోపేతం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- బయో ఏషియా 20వ సదస్సును ప్రారంభించిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** లైఫ్‌సైన్సెస్ రంగానికి ప్రపంచ హబ్‌గా హైదరాబాద్ నగరం అవతరించిందని మంత్రి కేటీఆర్ చెప్పారు. తెలంగాణరాష్ట్రం ఇప్పటికే లైఫ్‌సైన్సెస్, ఫార్మా రంగ పర్యావరణ వ్యవస్థకు నిలయంగా ఉందని కేటీఆర్ తెలిపారు. తలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బయో ఏషియా 20వ సదస్సును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కెటి.రామారావు ప్రారంభించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్‌ఐసీసీ) వేదికగా జరుగుతున్న ఈ సదస్సు నేటి నుంచి మూడు రోజులపాటు కొనసాగనుంది. ఆరోగ్య పరిరక్షణలో భవిష్యత్తు తరానికి మార్గదర్శనం అనే నినాదంతో బయో ఏషియా సదస్సు2023 నిర్వహిస్తున్నామన్న మంత్రి కేటీఆర్.. హైదరాబాద్ ఫార్మాసిటీ వరల్డ్ లార్జెస్ట్ ఫార్మా హబ్ నిర్మాణం జరుగుతోందన్నారు. గత 7 సంవత్సరాల కాలంలో 3 బిలియన్ డాలర్లకుపైగా (25 వేల కోట్లు) పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇక్కడ 800 కుపైగా ఫార్మా, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని, వీటి విలువ 50 బిలియన్ డాలర్లుగా ఉందని చెప్పారు. ప్రపంచంలోనే మూడింట ఒకవంతు వ్యాక్సిన్ల ఉత్పత్తి మన రాష్ట్రంనుంచే జరుగుతుండగా, దేశీయ ఔషధ ఎగుమతుల్లో 30 శాతం, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్ ఉత్పత్తిలో 40 శాతం, ఏపీఐ ఎగుమతుల్లో 50 శాతం తెలంగాణ నుంచే జరుగుతోందని గర్వంగా చెప్పారు. టాప్-10 ప్రపంచ ఫార్మా కంపెనీల్లో నాలుగు కంపెనీలు మన రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపారు. హైదరా బాద్‌లో 20కిపైగా లైఫ్‌సైన్సెస్, మెడ్‌టెక్ ఇంక్యుబేటర్లు ఉన్నాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. అందులో బయో ఏషియా సదస్సు కూడా ఒకటన్న ఆయన... ప్రపంచవ్యాప్తంగా గొప్ప పేరు

మిగతా... 2లో



బండారు రజిని



సమిల్ల వాణి



వల్లెపు రేణుకా



అడువల జ్యోతి

### ఇంకెన్నాళ్లీ.. ఎదురు చూపులు

## మిగిలింది రెండేళ్లే?

### జగిత్యాల మున్సిపల్ చైర్పసన్ పదవికై.. ఆశావాహుల ఆందోళన

### ఎమ్మెల్యే కరుణాకటాక్షాలకై పడిగాపులెనా?

**జగిత్యాల ఫిబ్రవరి 24(ప్రజా మంటలు):** జగిత్యాల మున్సిపల్ చైర్పసన్ పదవి కాళీ అయి నెలరోజులు గడిచిపోయాయి. ఇక మిగిలింది 23 నెలలే. ఈ పదవికొరకు ఆశపడుతున్న నలుగురు కౌన్సిలర్లు తమ ప్రయత్నాలు తాము చేస్తున్నా, అంతా ఎమ్మెల్యే కరుణాకటాక్షలపైనే ఆధారపడి ఉంటుందని అధిష్టాన వర్గం తప్పించుకొంటుంది. జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ కానీ, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు కానీ తమకేమి తెలియదని అంతా ఎమ్మెల్యేనే చూసుకొంటాడని చేతులెత్తేశారు.

మున్సిపల్ ఎన్నికలు జరిగిన నాటి నుండి చైర్పసన్ పదవిని ఆశించిన ముగ్గురు కౌన్సిలర్లు, ఆ నాడు కవితక్క మాట మేర వెనిక్కి తగ్గారు. మూడేళ్లు పూర్తి కావడంతో అవిశ్వాసం అంటూ, కొన్నాళ్లు ఆనాటి



చైర్పసన్ బోగ శ్రావణిని పదవి నుండి దించేశారు. కానీ ఆమె పార్టీలోనే ఉంటూ, అధిష్టాన వర్గం ఏదైనా చేస్తుందనే ధీమాతో ఇన్నాళ్ళు

మిగతా... 5లో

## ప్రోటోకాల్ వివాదంలో తొలగించిన శిలాపలకాలు

**శిలాపలకంపై పేరు లేదని గ్రంథాలయ ఛైర్మన్ అలక**



**జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** సారంగాపూర్ మండలం పెంబెట్లలో 86 లక్షల అంచనా వ్యయంతో దుబ్బరాజన్న దేవాలయ రాజగోపురం, కోనాపూర్లో 5 కోట్ల 65 లక్షల వ్యయంతో గ్రామంలో హైలెవల్ వంతెన నిర్మాణానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమిపూజ చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాపాలకంపై జిల్లాగ్రంథాలయ ఛైర్మన్ డా. పి. చంద్రశేఖర్ గౌడ్ పేరు లేకపోవడంతో కినుకు వహించిన చంద్రశేకాహర్ గౌడ్ మంత్రి, శాసనసభ్యులు సంజయ్ కుమార్ సమక్షంలో తీవ్ర అసంతృప్తి వెల్లడించారు.
సభలో మాట్లాడుతో, జిల్లాలో జరిగే కారక్రమాలకు తనను పిలిచినా, ప్రోటోకాల్ ప్రకారం అధికారులు వ్యవహారించడం లేదని, ఇక్కడ కూడా శిలాపాలకంపై నా పేరు లేదని, ఇది భావ్యం కాదని అన్నారు. ప్రభుత్వ పరంగా జరిగే కార్యక్రమాలలో

మిగతా... 5లో

## పుంజుకుంటున్న భారత ఆర్థిక వ్యవస్థ

- ప్రపంచంలో స్థిరత్వం, విశ్వాసం, వృద్ధికి కృషి
- జి20కి ఆతిథ్యంతో బలపడుతున్న ఆర్థిక బంధం
- ఆర్థికమంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లతో మోడీ
- బెంగళూరు జి20 సన్నాహక సదస్సులో వీడియో కాన్ఫరెన్స్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** జి20 సదస్సుకి ఆతిథ్య మివ్వడంతో భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రపంచంలో స్థిరత్వం, విశ్వాసం, వృద్ధిని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జి-20 సమావేశం సందర్భంగా ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లతో ప్రధాని శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బెంగళూరులో ప్రారంభమైన జీ-20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్



బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ

మిగతా... 2లో



వరంగల్ ఘటనపై

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

- ప్రీతిది లవ్‌జిహాదీ కేసు అన్న బండి సంజయ్
- హిందూ అమ్మాయిలను టార్గెట్ చేశారని ఆరోపణ
- కొండగట్టులో దొంగతనంపై బండి దిగ్భ్రాంతి

**వరంగల్, ఫిబ్రవరి24 (ప్రజామంటలు):** మెడికో సూసైడ్ అటెంప్ట్ వెనక సీనియర్ వేధింపులే

మిగతా... 2లో

## మేఘాలయలో కమల వికాసం తథ్యం

- ప్రజలు తిరస్కరించిన కాంగ్రెస్ విమర్శలు పట్టించుకోం
- బిజెపి ప్రచార సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** మేఘాలయ ఎన్నికల్లో బిజెపి దూకుడు పెంచింది. 27న జరిగే ఎన్నికల్లో ముమ్మరం ప్రచారం చేపట్టింది. ప్రదాని మోడీ శుక్ర వరాం అక్కడ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ వ్యవ హార శైలి, ప్రయోగిస్తున్న పదజాలంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి ప్రజలే దీటైన సమాధానం

మిగతా... 2లో



## ప్రీతిని వేధించిన సైఫ్



- వాట్స్‌గ్రూప్ మేసేజీల్లో వేధింపులు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన మారని సైఫ్
- ఎస్సీ,ఎస్టీ ఆట్రాసిటీ కింద కేసు నమోదు
- వరంగల్ సిపి రంగనాథ్ వెల్లడి

**వరంగల్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** వరంగల్ వైద్య విద్యార్థి ప్రీతిని మరో సీనియర్ విద్యార్థి సైఫ్ వేధించడం నిజమేనని వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు. ప్రీతి చాలా సెన్సిటివ్ అని వెల్లడించారు. ప్రీతి ప్రశ్నించడాన్ని సైఫ్ తట్టుకోలేక పోయాడని, ఈ కారణంగానే ప్రీతికి సహకరించవద్దని తన స్నేహితులకు చెప్పాడని శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రీతిని సైఫ్ ఉద్దేశపూర్వకం గానే వేధించాడని రంగనాథ్ నిర్ధారించారు. ప్రీతికి నేర్పించే క్రమంలో గట్టిగా చెబుతున్నానని సైఫ్ వాదిస్తున్నాడని, కానీ మొదట్నుంచీ సైఫ్ వల్ల ప్రీతి ఇబ్బంది పడుతూ వచ్చిందని వివరించారు.
వాట్సాప్ గ్రూపులో ప్రీతిని టార్గెట్ చేస్తూ సైఫ్ వేధించాడన్నారు. ఇద్దరి మధ్య రెండు, మూడు ఘటనలు జరిగాయని వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో ప్రీతి గురించి

మిగతా... 2లో

### తెలంగాణ ఎంసెట్, పీజీసెట్

## షెడ్యూల్ విడుదల

- మే 7 నుంచి ఎంసెట్ పరీక్షల నిర్వహణ
- 28న విడుదల కానున్న నోటిఫికేషన్
- ఏప్రిల్ 30న హాల్ టికెట్లు డౌన్‌లోడ్
- షెడ్యూల్ విడుదల చేసిన ప్రొఫెసర్ లింబాద్రి

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** తెలంగాణ ఎంసెట్, పీజీ సెట్ షెడ్యూల్ విడుదల చేస్తూ విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మే 7 నుంచి ఎంసెట్



పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 3 నుండి ఏప్రిల్ 4 ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. జరిమానతో మే 2 వరకు దరకాస్తులను తీసుకోనున్నారు. ఏప్రిల్ 30న హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. మే 7 నుండి 11 వరకు ఎంసెట్ పరీక్షలు జరగనున్నాయి. మే 29 నుంచి జూన్ 1 వరకు పీజీసెట్ ఈ పరీక్షలను జరగనున్నాయి. మార్చి 3 నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

మిగతా... 2లో



## కర్నాటకలో మళ్లీ విజయం బిజెపిదే..!

- యెడ్యూరప్ప, బొమ్మైల నాయకత్వంలో ముందుకు
- పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ ధర్మేంద్ర ప్రధాన్ ధీమా

**బెంగళూరు,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** కర్నాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ధీమా వ్యక్తంచేశారు. బిజెపి అభివృద్ధి మంత్రం, ప్రతిపక్షాల దుష్ప్రచార తంత్రాల మధ్యే ఎన్నికలు జరుగనున్నాయని 150కు పైగా స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ధీమా వ్యక్తంచేశారు. ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత సహ ఇన్‌చార్జిలు కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అణ్ణామలైలతో కలిసి విచ్చేసిన ఆయనకు దేవనహళ్ళి అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

మిగతా... 2లో

### తెలంగాణ విముక్తి తరహాలో

## దేశ విముక్తి

- బిజెపి,మోడీ నుంచి దేశాన్ని రక్షించుకోవాల్సిందే
- కెసిఆర్ ఎత్తిన పిడికిలితోనే ఇది సాధ్యం
- దేశ రక్షణకు కెసిఆర్ ముందుండి నడుస్తారు
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి

**నిజామాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** తెలంగాణకు విముక్తి దక్కినట్లే బిజెపి నుంచి భారతదేశానికి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. ఇది సిఎం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు.



తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ ఎనిమిదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలైన బీజేపీ,

మిగతా... 2లో

## ప్రజానాడి



## తెలంగాణ ఎంసెట్, పీజీసెట్
# షెడ్యూల్ విడుదల

**మొదటి పేజీ తరువాయి..**

లేట్ ఫీతో మే 24 వరకు అప్లికేషన్స్ తీసుకోనున్నారు. మే 21వ తేదీ నుండి ఆన్‌లైన్ లో హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రకల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ఎంసెట్ నోటిఫికేషన్ ఈనెల 28న విడుదల కానుంది. మార్చి 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభంకానున్నాయి. ఎలాంటి అపరాద రుసుము లేకుండా ఏప్రిల్ 10 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఎంసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. మే 7 నుంచి 11 వరకు ఎంసెట్ నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించిన సంగతి తెలిసిందే. మే 7 నుంచి 9 వరకు ఇంజినీరింగ్, మే 10 నుంచి 11 వరకు అగ్రికల్చర్, ఫార్మసీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు.ఎంసెట్ నోటిఫికేషన్‌– ఫిబ్రవరి 28న విడుదల చేస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 3 శుక్రవారం ప్రారంభం కానుంది. దరఖాస్తులకు చివరితేదీ– ఏప్రిల్ 10 గా నిర్ణయించారు. .250 ఫైన్‌తో– ఏప్రిల్ 15 వరకు స్వీకరిస్తారు. రూ.1000 అపరాద రుసుముతో– ఏప్రిల్ 20 వరకు, రూ.2500 ఫైన్‌తో– ఏప్రిల్ 25 వరకు,రూ.5000 అపరాధ రుసుముతో– మే 2 వరకు. దరఖాస్తులను స్వీకరిస్తారు. ఫీజు– రూ.1100, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.600గా నిర్ణయించారు. ఏప్రిల్ 30 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్ష తేదీలు– మే 7 నుంచి 11 వరకు ఉంటాయి. 2023–24 విద్యాసంవత్సరానికి గాను ఇంజినీరింగ్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్–2023 షెడ్యూల్‌ను కూడా ప్రొఫెసర్ లింబాద్రి విడుదల చేశారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఈ నెల 28న విడుదల కానుంది. ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ మార్చి 3 నుంచి ఏప్రిల్ 30 వరకు కొనసాగనుంది. పరీక్షలను మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహిస్తారు. పీజీసెట్ నోటిఫికేషన్‌– ఫిబ్రవరి 28న కాగా, ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం– మార్చి 3 నుంచి ఏప్రిల్ 30 వరకు స్వీకరిస్తారు. రూ.250 ్నతో– మే 5 వరు, రూ.1000 అపరాద రుసుముతో– మే 10, రూ.2500 ఫైన్‌తో– మే 15, రూ.5000 అపరాధ రుసుముతో– మే 24 వరకు స్వీకకరిస్తారు. దరఖాస్తు ఫీజు– రూ.1100, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.600గా నిర్ణయించారు. హాల్‌టికెట్లను మే 21 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్ష తేదీలు– మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహిస్తారు.

## కర్నాటకలో మళ్లీ
# విజయం బిజెపిదే..!

**మొదటి పేజీ తరువాయి..**

అనంతరం నేరుగా మల్లేశ్వరంలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకుని భారతమాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తదుపరి ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటికే రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారని, ప్రధాని ఈసారి కర్ణాటకకు తన అమూల్య సమయంలో అధికభాగం కేటాయిస్తుండం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. పార్టీజాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి అరుణ్‌సింగ్‌లు కూడా రాష్ట్రంలో విస్తృత పర్యటనలు చేస్తున్నారన్నారు. బీజేపీ అందరి పార్టీగా గుర్తింపు పొందిందని ప్రత్యేకించి రైతులు, మహిళలు, దళితులు, బలహీన వర్గాలు ఇలా అన్ని వర్గాల ఆదరణను చూరగొంటోందన్నారు. దక్షిణాదిన కర్ణాటక బీజేపీకి కంచుకోటగా ఉందన్నారు. యడియూరప్ప, బసవరాజ బొమ్మైల సారథ్యంలోనే ఎన్నికలకు వెళతామని పార్టీ నేతల మధ్యఎలాంటి అభిప్రాయ బేధాలు లేవని ఆయన స్పష్టం చేశారు. తమది అభివృద్ధి అజెండా కాగా ప్రతిపక్షాలది విధ్వంసభరిత అజెండా అని అభివర్ణించారు. ఈ సందర్భంగా బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ సభ్యుడు పీసీ మోహన్ కూడా హాజరయ్యారు.

## వరంగల్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో
# విచారణ జరపాలి

**మొదటి పేజీ తరువాయి..**

కారణమని పేరెంట్స్ ఆరోపిస్తున్నా.. దీన్ని చిన్న కేసుగా చూపిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపించారు. 100 శాతం ఇది లవ్ జీహాదీ కేసేనన్న ఆయన... ఇది రాగింగ్ అండ్ లవ్ జీహాద్ కేసని వ్యాఖ్యానించారు. హిందు అమ్మాయిలను టార్గెట్ చేసి వేధిస్తున్నారని చెప్పారు. నిందితుడు బయట ఉంటే కొడతారని చిన్న కేసు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. దీని వెనక రాష్ట్ర ప్రభుత్వమే ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. కుక్క కరిచి చిన్న పిల్లోడు చనిపోతే కూడా ఇలాగే నిర్లక్ష్యంగా స్పందించారని సంజయ్ విమర్శించారు. ప్రీతి కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం మానవ మృగంగా వ్యవహరిస్తున్నారన్న ఆయన.. ఈ ఘటనపై ఇంకా స్పందించ లేదని, ఎస్టీలంటే కేసీఆర్ కు చిన్న చూపని ఆరోపించారు. ఇకపోతే కేసీఆర్ ది ఐరన్ లెగ్... అందుకే కొండగట్టులో చోరీ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గర్భగుడికే రక్షణ కల్పించలేని పరిస్థితి ఏర్పడిందన్న ఆయన.. ఇక రాష్ట్రాన్ని ఏం కాపాడుతారని ఎద్దేవా చేశారు. మీరు, మీ కుటుంబసభ్యులు స్థలాలు కొన్నందుకే అభివృద్ధి జపం చేస్తున్నారన్న ఆయన.. అక్కడ సీసీ కెమెరాలు లేవా అని ప్రశ్నించారు. పిచ్చోడి పని అని కొండగట్టు కేసును పక్కదారి పట్టించినా పట్టిస్తారని ఎద్దేవా చేశారు. మీరు దర్శించుకున్న కొండగట్టుపైనైనా స్పందించమని బండి సంజయ్ కోరారు. దేవునిపై కేటీఆర్‌కు నమ్మకం లేదని, హిందూ దేవుళ్లను అవహేళన చేయడంలో కేసీఆర్, కేటీఆర్, ఎంఐఎం పోటీ పడుతున్నాయని ఆరోపించారు. మేము రోజుకొక దేవున్ని పూజిస్తాం. మీకేం నొప్పి అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ తీసుకునే మీకు లవంగానికి, తంబాకుకు ఏం తేడా తెలుస్తుందంటూ మండిపడ్డారు..

# ప్రీతిని వేధించిన సైఫ్

**మొదటి పేజీ తరువాయి..**

అవమానకర పోస్టులు పెట్టాడన్నారు. గ్రూపులో పోస్టు పెట్టి తనను అవమానపరచవద్దని సైఫ్‌ని ప్రీతి వేడుకుందన్నారు. తనను అవమానపరిచావని సైఫ్‌తో ప్రీతి చెప్పిందని, ఏదైనా ఉంటే హెచ్‌వోడీల దృష్టికి తీసుకురావాలని ప్రీతి కోరిందని వెల్లడించారు. సైఫ్ తన ఇతర మిత్రులతో కలిసి వాట్సాప్‌లో ప్రీతిని వేధించినట్టు తేలిందని వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు. 20వ తేదీన సైఫ్ వేధింపుల గురించి ప్రీతి తన తండ్రికి చెప్పిందని వెల్లడించారు. 21న ప్రీతి, సైఫ్‌తో కాలేజీ యాజమాన్యం విచారించిందని తెలిపారు. అయినా సైఫ్ తగ్గక పోవడంతో.. మంగళవారం ఆత్మహత్యాయత్నం చేసిందని వెల్లడించారు. సేకరించిన ఆధారాల ద్వారా సైఫ్‌ను అరెస్ట్ చేశామని.. దీనిలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. సైఫ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేశామని వరంగల్ సీపీ రంగనాథ్ వెల్లడించారు. సైఫ్ గత నాలుగు నెలలుగా ప్రీతిని వేధించినట్లు ఆధారాలున్నాయని తెలిపారు. వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ పెట్టి ప్రీతిని అవమానించాడని చెప్పారు. గ్రూప్‌లలో మెసేజ్‌లు పెట్టి వేధించొద్దని ప్రీతి వేడుకున్నా సైఫ్ వినలేదన్నారు. బ్రెయిన్ లేదంటూ సైఫ్‌హేళన చేస్తూ మాట్లాడుతున్నాడని ప్రీతి ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. హానికర ఇంజెక్షన్ల గురించి ప్రీతి గూగుల్‌లో వెతికిందని తెలిపారు. సైఫ్ వేధింపులు తట్టుకోలేకే ప్రీతి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిందన్నారు. వాట్సాప్ గ్రూపులలో మెసేజ్ లు పెట్టి వేధించడం కూడా ర్యాగింగ్ కిందకే వస్తుందని సీపీ తెలిపారు. నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టామని..కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రచారం చేయడం సరికాదన్నారు.

# మేఘాలయలో కమల వికాసం తథ్యం

**మొదటి పేజీ తరువాయి..**

చెబుతారన్నారు. మేఘాలయ శాసనసభ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మేఘాలయలో అంతటా బీజేపీ ఉందన్నారు. మోదీ, మీ కమలం వికసిస్తుంది అని ప్రజలు చెప్తున్నారన్నారు. ప్రజలు తిరస్కరించిన కాంగ్రెస్ పార్టీకి చెందినవారు మాత్రం మోదీ,నీ సమాధి నిర్మాణం జరుగుతుందని అంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరాను ఢిల్లీ విమానాశ్రయంలో అస్సాం పోలీసులు గురువారం అరెస్టు చేసినపుడు ఆ పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు నియంతృత్వం సాగబోదు, మోదీ, నీ సమాధి నిర్మాణం జరుగుతుందని నినాదాలు చేశారు. దీనిని మోదీ శుక్రవారం పరోక్షంగా ప్రస్తావించారు. దురాలోచనగల వారికి, దుష్ట పదజాలాన్ని వాడేవారికి ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు. మేఘాలయలో అన్ని చోట్ల బీజేపీ కనిపిస్తోందన్నారు. కొండ ప్రాంతాలు, మైదానాలు, గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి చోట బీజేపీ ఉందన్నారు. కమలం వికసిస్తోందన్నారు. దేశ ప్రజల తిరస్కరణకు గురైనవారు చేసే విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఇటీవల ముంబైలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ ఆరోపించిందని, దీనిపై సంయుక్త పార్లమెంటరీ సంఘం చేత దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని నరేంద్ర గౌతమ్ దాస్ మోదీ అని పేర్కొన్నారు. మోదీ తండ్రి పేరు దామోదర్ దాస్ మోదీ కాగా, గౌతమ్ దాస్ అని చెప్పడాన్ని బీజేపీ నేతలు ఖండించారు. ఆయనపై కేసులు పెట్టారు. అస్సాంలో నమోదైన కేసులో ఖేరాను పోలీసులు అరెస్టు చేశారు. మేఘాలయ శాసన సభ ఎన్నికలు ఈ నెల 27న జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మార్చి 2న జరుగుతుంది.



# తెలంగాణ విముక్తి తరహాలో దేశ విముక్తి

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తూ బిఆర్‌ఎస్ ప్రభుత్వంపైనా సీఎం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్‌ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్ట్‌లను నిర్మిస్తూ కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా, రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెడుతుండగా కేంద్రంలో ఉన్న బీజేపీ, మోదీ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ పుట్టుకను అవమానించిన ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా వివక్షత చూపుతున్నారని అన్నారు. మనకు నిధులు ఇవ్వకపోగా దేశంలోని అనేక ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అప్పనంగా అమ్మేస్తున్నారని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని అన్నారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మించిందని ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు ఆయువు పట్టు అయిన మల్లన్నసాగర్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. మల్లన్నసాగర్ నిర్మాణమైతే టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరువస్తుందనే దురుద్దేశ్యంతో బీజేపీ, కాంగ్రెస్ నేతలు అడుగడుగునా అడ్డుకు న్నారని మండిపడ్డారు. భూ నిర్వాసితులతో 361 కేసులు వేయించారన్నారు. అయినప్పటికీ సీఎం కేసీఆర్ వెనకడుగు వేయకుండా మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యే వరకు నిద్రపోలేదని అన్నారు. ఈ రోజు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ పూర్తికావడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగు తుందన్నారు. ఇదే మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు కాళేశ్వరం జలాలను మళ్లించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిజామాబాద్ కూడా లబ్ది పొందుతుందన్నారు. ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి తెలంగాణ రైతులకు గోదావరి జలాలతో పంటలు పండేవిధంగా చూశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రపంచమే అబ్బుర పడుతుందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పనులు చేస్తున్నప్పటికీ తెలంగాణలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు విషం చిమ్మే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పుట్టుకనే అవమానించాడని మండిపడ్డారు. తెలంగాణను అవమానించిన, నిధులు ఇవ్వకపోవడాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు అధిష్ఠానాన్ని ఎందుకు నిలదీయడం లేదని కవిత ప్రశ్నించారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల జిల్లా వ్యవసాయ రంగ ముఖచిత్రం మారిందని అన్నారు. రూ.300 కోట్లతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువలను ఆధునికీకరించామని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా రూ.1500 కోట్లతో నాలుగు నియోజకవర్గాలకు 1 లక్ష 82 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని అన్నారు. మంజీరాపై రూ.476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఇలా జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మోదీ ప్రభుత్వం రైతుల బోరు మోటార్లకు మీటర్లను బిగించి చార్జీల పేరిట దోపిడీ చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎనిమిదేళ్లుగా నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని పార్లమెంట్‌లో టీఆర్‌ఎస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వం పట్టించుకోకుండా బోర్డు రాకుండా అడ్డుకున్నారంటూ విమర్శించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఒకరు, నలుగురు బీజేపీ ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రజల పక్షాన పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోయిందన్నారు.

తెలంగాణ ప్రజల పక్షాన కాకుండా దేశ ప్రజల సమస్యలపైన టీఆర్‌ఎస్ కేంద్రంనైన, ప్రధాని నరేంద్రమోదీనైనా నిలదీసేందుకు వెనకాడబోమని కవిత అన్నారు. యుద్ధం మొదల య్యిందని, అన్ని పార్టీలు ముందుకు వస్తున్నాయని అన్నారు. అందుకు కెసిఆర్ నాయకత్వం వహిస్తారని కవిత అన్నారు.

# పుంజుకుంటున్న భారత ఆర్థిక వ్యవస్థ

**మొదటి పేజీ తరువాయి..**

మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, అధిక రుణాల వంటి ప్రపంచసవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో బహుపాక్షిక బ్యాంకుల అత్యంత బలహీనమైన పౌరులపై దృష్టి పెట్టాలని తాను కోరుతున్నాని అన్నారు. గ్లోబల్ ఎకనామిక్ లీడర్‌షిప్ ఒక సమగ్ర ఎజెండాను రూపొందించడం ద్వారా మాత్రమే ప్రపంచ నమ్మకాన్ని తిరిగి




అభివృద్ధిని బలోపేతం చేయాల్సి వుందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మహమ్మారి, యుద్ధాలు, రాజకీయ ఉద్రిక్తతలు దెబ్బతీశాయని అన్నారు. ఈ పరిణామాలతో పలు దేశాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నాయని అన్నారు. మరింత సురక్షితమైన, విశ్వసనీయమైన, సమర్థవంతమైన పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని సృష్టించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన డిజిటల్ చెల్లింపులు పర్యావరణ వ్యవస్థ, పాలన, ఆర్థిక, జీవనోపాధిని సమూలంగా మార్చిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ వినియోగదారులు, తయారీదారులు భవిష్యత్తు గురించి ఆశాజనకంగా, నమ్మకంగా ఉన్నారని.. మీరు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అదే సానుకూల స్ఫూర్తిని అందించాలని అన్నారు ప్రధాని మోదీ. మీ చర్చ ప్రపంచంలోని పొందగలుగుతుందని సూచించారు ప్రధాని మోదీ. భారతీయ వినియోగదారులు భవిష్యత్తు గురించి ఆశాజనకంగా, నమ్మకంగా ఉన్నారు. మీరు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అదే సానుకూల వైఖరిని అందిస్తారని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కోవిడ్ మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. అనేక దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు, ఇప్పటికీ ఆ పరిణామాలను ఎదుర్కొంటున్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన జీ20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల తొలి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పాల్గొన్నారు.

# ఏడుగంటలపాటు నిరంతర జాతీయగీతాలాపన

### రికార్డు సృష్టించిన కరీంనగర్ యువతి అర్చన
### అభినందించి సత్కరించిన మంత్రి సత్యవతి

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** వరుసగా 7 ఏడు గంటల పాటు జాతీయ గీతం పాడి ప్రపంచ రికార్డు సృష్టించిన పండుగ అర్చనను మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. జాతీయ గీతాన్ని 75 సార్లు వరుసగా ఏడు గంటల పాటు ఆలపించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డా.అర్చన పండుగ సాధించిన ఘన విజయాలను గుర్తించి జాతీయ పత్రిక 'తారే జమీన్ పర్' సంపాదకులు రూపొందించిన ఫిబ్రవరి సంచికను రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ అర్చన జాతీయ గీతాన్ని ఆలపించి ప్రపంచ రికార్డును సొంతం చేసుకోని దేశం గర్వించేలా చేసిందని మంత్రి కొనియాడారు. జాతీయతా భావాన్ని పెంపొందించడంతోపాటు, భారత జాతీయ గీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నం చేసి అర్చన రికార్డు సాధించిందని మంత్రి అన్నారు. వ్యక్తిగత గుర్తింపు కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు, ఎన్నో సాహసాలు చేస్తున్న వాళ్లను చూశాం. కాని మొట్టమొదటిసారిగా జాతీయ గీతాన్ని గౌరవిస్తూ.. జనగణమన మహత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే ప్రయత్నం చేసిన అర్చన నేటి యువతకు ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం మంత్రి అర్చనను శాలువతో సత్కరించి అభినందించారు. ఇలాగే జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. కరీంనగర్ వాస్తవ్యురాలైన పండుగ అర్చన గతేడాది జూలైలో ఐదు భాగాలు గల సంపూర్ణ జనగణమన 75 సార్లు గిన్నీస్ బుక్ నమోదు కోసం ఆలపించడం జరిగింది. స్వాతంత్యం÷–ర సాధించి 75 వసంతాలు ముగిసిన సందర్భంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాది కా అమృతా మహోత్సవంను స్ఫూర్తిగా తీసుకుని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వజ్రోత్సవాల్లో భాగంగా నేటి తరానికి



జాతీయ గీతం గొప్పతనాన్ని గుర్తు చేయడం ఈ ప్రయత్నం చేసినట్టు పండుగ అర్చన తెలియజేశారు.

కాగా 2022 లో పండుగ అర్చన విద్యా రంగంలో ఎనలేని సేవలందించి నందుకు గాను ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు కూడా కైవసం చేసుకుంది. అదే సంవత్సరం లో సౌత్ వెస్ట్రన్ అమెరికన్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను కూడా పొందారు. బీబీసీ, అల్ ఇండియా రేడియో పండుగ అర్చన ప్రతిభను కొనియాడుతూ ప్రత్యేక కథనాలను విలువరించాయి. కార్యక్రమంలో సి.సజీవ నంబూద్రి స్వామి , బీఆర్‌ఎస్ నాయకులు రంగా రెడ్డి పాల్గొన్నరు.

## ఏడేళ్లలో 25వేల కోట్ల
# పెట్టుబడులు రాక

**మొదటి పేజీ తరువాయి..**

ప్రతిష్ఠలున్న శాస్త్రవేత్తలు, మేధావులు ఏకమై రాబోయే తరానికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. లైఫ్ సైనెన్స్ రంగంలో అద్భుత సేవలు అందించిన వ్యక్తులకు ప్రదానం చేసే 'జీనోమ్




వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు' ఈ ఏడాది ప్రొఫెసర్ రాబర్ట్ లాంగర్‌కు అందజేయనున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన 19 బయో ఏషియా సదస్సుల ద్వారా ప్రపంచంలోని 100 కుపైగా దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, మేధావులు, నోబెల్ బహుమతి గ్రహీతలు,లాస్కర్ అవార్డ్ గ్రహీతలు, నిపుణులను ఒకే వేదికపైకి తెచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్, నేషనల్ హెల్త్ అథారిటీ అదనపు సీఈవో బసంత్ గార్గ్, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు. మూడురోజులపాటు జరుగనున్న ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల నుంచి 2 వేలకు మందికిపైగా ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా లైఫ్ సైన్సెస్, ఫార్మా, మెడ్‌టెక్, ఆరోగ్య సంరక్షణ రంగాలపై నిపుణుల ప్రసంగాలు, బృంద చర్చలు జరుగనున్నాయి. వ్యాపార భాగస్వామ్యాలు, సాంకేతిక సమావేశాలు, ప్రపంచస్థాయి నిపుణులతో చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్స్, సీఈవో కాంక్లేవ్, స్టార్టప్ షోకేస్, బయోపార్క్ సందర్శనలు తదితర కార్యక్రమాలు ఉంటాయి. రెండురోజులపాటు లైఫ్‌సైన్సెస్, ఫార్మా, పరిశ్రమ రంగాలకు చెందిన ప్రముఖుల తో సమావేశాలు నిర్వహిస్తారు. చివరిరోజు వివిధ కంపెనీలకు చెందిన ప్రదర్శన ఉంటుంది. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానోత్సవం నిర్వహిస్తారు. హైదరాబాద్‌లో 20కిపైగా లైఫ్‌సైన్సెస్, మెడ్‌టెక్ ఇంక్యుబేటర్లు ఉన్నాయి. దేశంలోని మరే నగరంలో ఇన్ని లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు బయో ఏషియా సదస్సు ఎంతగానో దోహదపడుతుందని చెప్పవచ్చు. అలాగే, 50కిపైగా దేశాలనుంచి ప్రతినిధులు వస్తున్నందున హైదరాబాద్‌లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఉంటుంది.

# సైకో సైఫ్‌కు 14 రోజుల రిమాండ్

### కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి ఆదేశాలు
### సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులు నిజమేనన్న మంత్రి
### నిందితుడిపై కఠిన చర్య తీసుకుంటామన్న ఎర్రబెల్లి

**వరంగల్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** నిమ్స్‌లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న మెడికో స్టూడెంట్ ప్రీతి కేసులో నిందితుడు సైఫ్‌ను పోలీసులు వరంగల్ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత సైఫ్ ను ఖమ్మం జైలుకు తరలించారు. అంతకుముందు సైఫ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తోపాటు ర్యాగింగ్ కేసు కూడా నమోదు చేశారు. నిందితుడు సైఫే పైనే మొదటి నుంచీ ప్రీతి తండ్రి నరేందర్ వాదిస్తుండగా.. సైఫ్ గత నాలుగు నెలలుగా ప్రీతిని వేధించినట్లు ఆధారాలున్నాయని సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ పెట్టి ప్రీతిని అవమానించాడని చెప్పారు. గ్రూప్‌లలో మెసేజ్ లు పెట్టి వేధించొద్దని ప్రీతి వేడుకున్నా సైఫ్ వినలేదన్నారు. బ్రెయిన్ లేదంటూ సైఫ్ హేళన చేస్తూ మాట్లాడుతున్నాడని ప్రీతి ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. సైఫ్ వేధింపులు తట్టుకోలేకే ప్రీతి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిందని వివరించారు. ఇదిలావుంటే సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపుల వల్లే పీజీ వైద్య విద్యార్థిని ప్రీతికి ఇలాంటి పరిస్థితి వచ్చిందని, నిందితుడిపై చర్యలు తీసుకున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు. ఇప్పటికే అరెస్ట్ చేసి, జైలుకు కూడా పంపించామన్నారు. గతంలో ప్రీతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే మాట కొంతవరకు వాస్తవమే అని చెప్పారు. ఈ విషయంలో మాత్రం నిందితుడికి శిక్ష తప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి ఆరోగ్యంపైనే దృష్టి సారించిందని, ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు. సైఫ్ చాటింగ్ చేసిన మెసేజ్‌లన్నీ దొరికాయన్నారు. బీజేపీ కామెంట్స్ సరైనవిగా ఉండవని కొట్టిపారేశారు. ప్రీతి చాలా బ్రిలియంట్ స్టూడెంట్ అన్నారు. ప్రీతి కుటుంబానికి అందరూ అండగా ఉండాలని, లేనిపోనివి సృష్టించవద్దని కోరారు. ప్రస్తుతం ప్రీతి ఆరోగ్య పరిస్థితి సీరియస్ గానే ఉందన్నారు. అయితే..ఆమెకు ఎటువంటి జబ్బులు లేవని, కోలుకుంటోందని ఆశిస్తున్నామని చెప్పారు.

## ఖర్గేకు సిడబ్ల్యూసి
# సభ్యుల నామినేషన్ పవర్

### పార్టీ స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవ నిర్ణయం

**రాయ్‌పూర్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సభ్యులందరినీ నామినేట్ చేసే అధికారాన్ని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కట్టబెడుతూ పార్టీ స్టీరింగ్ కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. సీడ బ్ల్యూసీకి ఎన్నికలు అవసరం లేదని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ పోషించవలసిన పాత్రను దృష్టిలో ఉంచుకుని, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనడం కోసం, సీడబ్ల్యూసీకి ఎన్నికలు నిర్వహించరాదని నిర్ణయించినట్లు తెలిపారు. సీడబ్ల్యూసీ ఎన్నికల గురించి కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ స్వేచ్ఛగా, అరమరికలు లేకుండా చర్చించిందన్నారు. సీడబ్ల్యూసీ సభ్యులందరినీ నియమించే అధికారాన్ని పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగించాలని స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. స్టీరింగ్ కమిటీ సమావేశంలో 45 మంది సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో కొందరు సీడబ్ల్యూసీ ఎన్నికలకు అనుకూలంగా, మరికొందరు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రధాన మంతులను సీడబ్ల్యూసీలో నియమిస్తారన్నారు. సీడబ్ల్యూసీలో 50 శాతం పదవులను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, మైనారిటీలు, యువతకు కేటాయించి నట్లు తెలిపారు. స్టీరింగ్ కమిటీ తీసుకున్న ఈ ఏకగ్రీవ నిర్ణయాన్ని ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులంతా మద్దతిస్తారనే సంపూర్ణ విశ్వాసం తమకు ఉందని చెప్పారు. స్టీరింగ్ కమిటీ సమావేశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొనలేదు.

# జడ్పీ చైర్పర్సన్ పరామర్శ

**జగిత్యాల రూరల్ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** జాగృతి మహిళా విభాగం నాయకురాలు జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన శ్యామల ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చనిపోగ వారి భౌతిక కాయానికి



పూలమాలవేసి నివాళులు అర్పించిన జడ్పీ చైర్పర్సన్ దావ వసంత. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ప్రభుత్వ పరంగా వారిగి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సర్పంచ్లు బొల్లే సత్తమ్మ గంగారాం, బొడ్డు దామోదర్, ఉప సర్పంచ్ రామ్ మోహన్. గ్రామ శాఖ అద్యక్షుడు రాజిరెడ్డి, రైతుబంధు మెంబర్ కట్ట రాజేందర్, మండల యూత్ కార్యదర్శి తిరుపతి రెడ్డి, జాగృతి మహిళా నాయకురాలు జమున, నాయకులు తదితరులు ఉన్నారు.

## సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలలో
# ఈటెల రాజేందర్ పర్యటన
### స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ

**సిరిసిల్ల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలలో పర్యటన కు వచ్చిన ఈటెల రాజేందర్ కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ ఘన స్వాగతం పలికారు. అనంతరం









వేములవాడ అర్బన్ మండల పరిదిలోని అగ్రహారం లో వేలసిన జోడి ఆంజనేయ స్వామిని ఈటెల రాజేందర్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శోభ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వీరితో పాటు వేములవాడ అర్బన్ బిజెపి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు సంతోష్ కుమార్, మరియు చందుర్తి, మేడిపల్లి, బిజెపి మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్

**తరిగొప్పుల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేసిన సర్పంచ్ అర్జుల రమ సంపత్ రెడ్డి. సి. సి. రోడ్డు నిర్మాణం యొక్క నిధులు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10



లక్షల రూపాయలు మంజూరైన వని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాషబోయిన రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం, ప్రాథమిక పాఠశాల చైర్మన్ నీల సంపత్, వార్డ్ నెంబర్లు మామిడాల ఐలయ్య, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఇట్టబోయిన సాయమ్మ, రాజు, ఎల్లయ్య, యాదయ్య, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలో
# పేలిన గ్యాస్ సిలిండర్

**సారంగాపూర్ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** కొన్ని గంటల్లో పెళ్లి జరగబోతుంది. పెళ్లి వారందరూ కళ్యాణమండపంలో సందడిగా గడుపుతున్నారు. ఒకేసారి గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో కళ్యాణ మండపంలో మంటలు భారీగా వ్యాపించాయి. మంటలను చూసి పెళ్లి వారందరూ ఎవరికి వారే పెళ్లి మండపం నుంచి పరుగులు తీశారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి గ్రామ శివారులోని సూర్య గార్డెన్ లో చోటు చేసుకుంది. శుక్రవారం పెళ్లి తంతు జరిగేది ఉండగా ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని పెళ్లికి హాజరైన బంధువులు అంటున్నారు. పెళ్లివారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది వచ్చిమంటలు ఆర్పడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు.

## జిఓ 58, 59, 76 క్రింద పట్టాల పంపిణీ ప్రారంభించి
# మార్చి చివరి వరకు పూర్తి చేయాలి

**జనగామ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మునిసిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం , వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హెుల్డ్ లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని, ప్రొఫార్మా 1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు దరఖాస్తులను సరిచూసుకోని నిర్ణయం తీసుకోవాలని సీఎస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో 51.86 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో వెంటనే నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు శిబిరాలను




పర్యటించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వేసవి దృష్ట్యా క్యాంపుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో కంటి వెలుగు అమలు సంబంధించి కలెక్టర్ ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజనల్ అధికారులు మధు మోహన్, క్రిష్ణవేణి, ఈఈ హౌజింగ్ దామోదర్ రెడ్డి, డిపిఓ వినోద్ కుమార్, డిహెచ్ఓ కెఆర్.లత, ఉప వైద్య అధికారి డా. సుధీర్ కుమార్, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నారు.

# 'ఆర్టీఐ ఆక్ట్' తో కదిలిన 'అటవీశాఖ'

- **నేరం చేసింది 'నాయకుడు' - బలి అయింది 'అమాయకుడు'**

**బుగ్గారం ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** సమాచార హక్కు చట్టం దరఖాస్తుతో జగిత్యాల జిల్లా అటవీశాఖ అధికార యంత్రాంగం కదిలొచ్చింది.జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్ ఆగడాలకు అడ్డూ – అదుపూ లేకుండా పోయిందని గ్రామాభివృద్ధి కోర్ కమిటీ చైర్మన్ తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపిం చారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతన బుగ్గారం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చుక్క గంగారెడ్డి మాట్లాడారు. బుగ్గారం పాఠశాలలో చెట్లు నరికిన కేసులో అటవీశాఖ అధికార యంత్రాంగం, తప్పనిసరి పరిస్థితుల్లో హుటాహుటిన చర్యలు చేపట్టింది. తగు విచారణ జరిపి, ఇద్దరు సాక్షులతో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. నేరం చేసిన మూల శ్రీనివాస్ గౌడ్, పార్టీ పెద్దల అండదండలతో తప్పుడు సమాచారం ఇచ్చి అటవీశాఖ అధికారులను కూడా తప్పుద్రోవ పట్టించి ఒక అమాయక దళిత కార్మిక యువకుణ్ణి "బలి" చేసి, చేయని నేరంతో కేసులో ఇరికించాడని ఆవేదన వ్యక్తం చేశారు.బుగ్గారం ప్రజలకు, దళితులకు, యువతకు జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై, బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం పై, అధికారుల నిర్లక్ష్యం పై, బిఆర్ఎస్ నేతల ఆగడాలపై దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, కుల సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు తక్షణమే స్పందించాలని చుక్క గంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో చుక్క గంగారెడ్డి తో పాటు విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెద్దనవేని రాజేందర్, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోశాధికారి సీగిరి అంజన్న, కోర్ కమిటీ వైస్ చైర్మన్



CASH/RECEIPT ORIGINAL
C.F. 140 NEW 61
TELANGANA
FOREST DEPARTMENT
DIVISION
S.No. 0155023 Date: 18/01/2023
Station: Buggaram vill/Mandal.

| Description | Amount in Rs. |
| --- | --- |
| Collected Rs. 3,000/- (Three Thousand only) from Sri D. Kiran S/o Lachanna R/o Buggaram towards 'C' fee vide POR. No. 3727/75, dt: 18/01/23 of FBO I/c Chinnapur in Nerella Section of Dharmapuri Range. | 3,000=00 |
| | 3,000=00 |

Office of the District Forest Officer JAGTIAL
Signature Dy. Forest Range Officer Dmp/Nerella

పెద్దనవేని రాగన్న, కళ్ళెం నగేష్, మొగిలి రాజన్న, డిండిగాల ప్రభాకర్, సిరికొండ గంగన్న, నక్క గంగన్న పాల్గొన్నారు.

# ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** వరంగల్ కాకతీయ మెడికల్ (కేఎంసి)లో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్ కు పాల్పడ్డ సీనియర్లను ర్యాగింగ్ నిరోధక చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని, అరెస్టు చేయడమే కాకుండా కారకులైన వారిని కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగే సందీప్ మాట్లాడుతూ %%%. కేఎంసి పిజి మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని వేధింపులకు గురి చేస్తూ, సీనియర్ విద్యార్థి తీవ్రమైన చిత్రహింసలకు పాల్పడ్డారని తెలిపారు. తీవ్ర మనస్థాపానికి గురైన జూనియర్ విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేసిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలకు సీనియర్ విద్యార్థులు పదేపదే పాల్పడుతున్న కనీసం ప్రిన్సిపాల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించలేదని విమర్శించారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చట్టాలపై నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించాలని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో




ఎస్ఎఫ్ఐ నాయకులు దూదిపాల యశ్వంత్ రెడ్డి, పవన్, శ్రవణ్, మమత, మాధవి, రోహిత్ పాల్గొన్నారు.

# మాంసం విక్రయదారులతో చైర్మన్ సమావేశం

**జనగామ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రక్కనున్న జంతు వదశాలలో మాంసం విక్రయదారులతో జనగామ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ.... పట్టణంలోని జంతు వదశాలలో మాత్రమే, ఆరోగ్యకరమైన జంతువులను వెటర్నరీ డాక్టర్ చే సర్టిఫై చేసిన తదుపరి మాత్రమే జంతువులను వధించి వ్యాపారము చేసుకొవాలని, ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని వాడినచో 5వేల నుండి 25 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రజిత, వెటర్నరీ డాక్టర్లు డాక్టర్ మదార్, డాక్టర్ నరసయ్య, డాక్టర్ సతీష్ , సానిటరీ ఇన్స్పెక్టర్ మల్లిగారి మధు, జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రీతి ఆత్మహత్య యత్నానికి కారణమైన నిందితుడు 'సైఫ్' ను కఠినంగా శిక్షించాలి

**జనగామ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** వరంగల్ కెఎంసి కళాశాలలో సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులు భరించలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ విద్యార్థిని ప్రీతికి న్యాయం చేయాలనీ నిందితుడు సైఫ్ ను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ ఊల్లెంగుల రాజు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎబివిపి నిరసన



కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థిని ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ ఎన్నో రోజులనుండి వేధింపులకు గురి చేస్తున్నాడని, వీటిని భరించలేక విద్యార్థిని ప్రీతి అధిక మొత్తంలో అనస్తిషియా ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని అన్నారు. బాధితురాలు తండ్రి ఇదే విషయమై ఎన్నోసార్లు కళాశాల ప్రిన్సిపల్ కు యాజమాన్యంకు పోలీస్ శాఖకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన నిందితుడు అధికార పార్టీకి చెందిన నాయకుడి బంధువు అనే కారణంతో నిర్లక్ష్యంగా వ్యవహరింరాని అన్నారు. ఫిర్యాదు చేసిన మొదటి రోజే స్పందిస్తే ఈ బాధాకర ఘటన జరిగివుండేది కదాన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు సైఫ్ లాంటి దూర్మార్గులు ఎంతో మంది తయారవుతున్నారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిందితులను గాలికి వదిలేయడం వల్ల ఎలాంటి భయం లేకుండా తిరుగుతున్నారని, అధికార పార్టీ నేతల అధికార అండదండలతో ఇలాంటి విచార ఘటనలు జరుగుతున్నాయని, వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందించి నిందితుడిని కఠినంగా శిక్షించి అతని డిగ్రీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పొన్నాల రమేష్, కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**తరిగొప్పుల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** మండలంలోని పోతారం గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముచ్చాల వెంకటరమణ



అధ్యక్షతన విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... విద్యార్థులు పెద్దవారు అయిన తర్వాత ఏమి కావాలో ఇప్పటి నుండి నిర్దేశించుకోవాలని 20 సంవత్సరాలు కష్టపడి చదివితే మిగతా జీవితం అంతా సుఖ మయంగా హెూదాగా బ్రతకడానికి బాటలు వేసుకోవాలని తెలియజేసినరు. ఈకార్యక్రమం లో పాఠశాల చైర్మన్ సుంకు మౌనిక, వైస్ చైర్మన్ మల్యాల రాజు, ఉపాధ్యాయులు ఆర్ రేణుక, పి అనిత, సుజాత, రవి, సిద్ధార్థ్ రెడ్డి, జి. రామచంద్రన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జనగామలో రంజిత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆదిత్య గురుకుల విద్యాలయంలో కేక్ కట్ చేసి బిస్కెట్లు పంపిణీ

## ఉచిత నట్టల మందు పంపిణీ

**జనగామ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులు చేసుకుంటున్న గొల్ల, కురుమలు, యాదవులకు చేయూతనిచ్చి ఆర్థికంగా బలపడాలని ఉద్దేశంతో వారు పెంచుకునే జీవాలకు నట్టల మందును ఉచితముగా అందజేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తెలిపారు. శుక్రవారం నర్మెట మండల కేంద్రంలో



నిర్వహించిన సామూహిక ఉచిత నట్టాల నివారణ మందు త్రాగించడం జరిగిందని ఆయన అన్నారు, జిల్లాలోని పాడి పరిశ్రమల రైతులు అందరూ అవకాశాన్ని వినియోగించుకుని పశువులకు నట్టల మందు త్రాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎస్. మనోహర్, వై. నరసయ్య స్థానిక సర్పంచ్, యాదవ సంఘం నాయకులు, జడ్పిటిసి, ఎంపిటిసి, తదితరులు హాజరయ్యారు.

# ఉక్రెయిన్ యుద్ధంతో పాఠాలు నేర్వాలి!

ఉక్రెయిన్ యుద్ధానికి ఏడాది పూర్తయ్యింది. ఈ ఏడాదిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. ఇటీవలే అమెరికా మరోమారు ఎగదోసి వెళ్లింది. యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు.

అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కరలేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది. పాక్‌ను ఎగదోస్తోంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నదేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్టపోయిందీ అందరికీ తెలుసు. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్య యుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నిటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నా యనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పుతోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్ర రాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగగ బడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూని యన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభి జాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం




చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతి మంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవ సానాలకు ఈ దురా క్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియ త్నాంలో అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకార పూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియ న్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఉక్రెయిన్ సంక్షోభం పతాకస్థాయికి చేరిన నేపథ్యంలో ఇప్పుడు ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## తస్మాత్ జాగ్రత్త..

రవి ,రాజు ఇద్దరు స్నేహితులు. బాగా చదువుతారు .బయట ఏదైనా కొనుక్కోవాలను కొన్నారు. వాళ్ళ క్లాసు టీచర్ సుమతి .పాఠశాల బయట పెట్టిన తినుబండారాలు కొనుక్కొని తింటే టీచర్ కోప్పడుతుంది. అందుకే తినాలనివున్నా, ఆ క్లాసు పిల్లలు సాహసం చెయ్యరు.

ఆరో తరగతి పిల్లలల్లో కొందరు, ఇంకొందరు పిల్లలు ఇంటర్వెల్లో రాములమ్మ, రత్తమ్మదగ్గర కొనుక్కొని తిని క్లాసుల్లోకి వెళ్ళారు.



పాఠశాల ముందు పెట్టి అమ్మే తినుబండారాలను కొనుక్కోవాలని మనసున్న భయపడే పిల్లలే అధికం. సైన్స్ టీచర్ సుమతి రోజు చెబుతూనే ఉంటుంది. "బయటపెట్టిన పదార్థాలు కొనకండి ,వాటి మీద ఈగలు దోమలు వాలుతాయి, అవి తింటే ప్రమాదమని".

రత్తమ్మకు ,రాములమ్మకు చెబుతూనేవుంటుంది, కవర్లు లేకుండా , నిలువవున్న పదార్థాలు అమ్మ వద్దని. సరేనమ్మా! అనివాళ్ళపని వాళ్ళు చేసేవారు. ఆ రోజు ఆరో తరగతిలోని శిరీష ,ఇతర క్లాసుల లో ఇద్దరు ముగ్గురు పిల్లలకు కడుపునొప్పి వచ్చి వాంతి చేసుకొన్నారు. ఆయమ్మను పిలిపించి అంతా శుభ్రం చేయించింది తెలుగు టీచర్ శ్రావణి. విషయం తెలిసిన సుమతి టీచర్ పిల్లలందరిని ఉదయం ఏమి తిన్నారని అడిగింది. రాములమ్మ దగ్గర జంతికలని కొందరు,కొందరు కారప్పూస అని చెప్పడంతో, రాములమ్మ, రత్తమ్మను హెడ్మాస్టర్ రూముకు పిలిపించింది సుమతి.

వాళ్ళ దగ్గరున్న తినుబండారాలను హెడ్మాస్టరుకు చూపెట్టమన్నది సుమతి టీచర్ ."ఇవి మీరు చేశారా ? బయట తెచ్చారా ?అని అడిగిండు "హెడ్మాస్టర్. "బయటనే తెచ్చామని, తెచ్చి వారం రోజులైంది. ఈ రెండు రోజులు బడి లేదు కదా"! అవే ఈరోజు తీసుకు వచ్చామన్నారు.

అవి విప్పిఅందరికీ చూపించింది సుమతీ టీచర్. అవి ముక్క వాసన వస్తున్నవి. "ఇవి తినే ఇద్దరు, ముగ్గురు పిల్లలు వాంతులు చేసుకున్నారు' . వాళ్ళకి ఏమన్నా అయితే బాధ్యత ఎవరిదని అడిగింది" సుమతి టీచర్. "మీరు ఇలా కల్తీ నూనెతో చేసినవి తీసుకురావద్దని ఎన్నిసార్లు చెప్పినా వింటూలేరన్నది".

చూడండమ్మా!"ఇలా కల్తీ నూనెతో చేసినవి తీసుకురావద్దని, అవి ఎప్పుడో చేసి ప్యాక్ చేసి పెడతారు. తాజా పండ్ల, బిస్కెట్లు లాంటివి, తాజాగుంటేనే తీసుకు రావాలన్నాడు" హెడ్మాస్టర్.

ఇప్పటి నుండి పిల్లలతో ఫుడ్ కమిటీ ఉంటుంది. వాళ్ళు మీరు తెచ్చినవి చూసిన తర్వాత అమ్ముకోవాలన్నాడు హెడ్మాస్టర్.

"ఏదో పొట్టకూటి కోసం అమ్ముకునే వాళ్ళం. పిల్లలకు బడి వున్న రోజే మా బతుకులు. బడి లేకుంటే ఇంటికాడ కూసోవడమే కదమ్మా! మూడు బాటల కాడ, పంచాయతీ బోర్డు దగ్గర అమ్మిన ఎవరో కొందరు కొంటారు. పిల్లలు బాగుంటేనే కదమ్మా మా బతుకని, ఇప్పటినుండి తేదీ చూసుకుని మంచివైతేనే తెస్తామన్నారు" రాములమ్మ ,రత్తమ్మ .

**– డా. బండారి సుజాత**

**హనుమకొండ, 9959771228**

# విలువల కోసం జీవితాంతం పాటుపడిన కాటం

## ఫిబ్రవరి 25...కాటం లక్ష్మీనారాయణ వర్ధంతి

ఆయన నిజాం వ్యతిరేక పోరాటయోధులలో ప్రముఖుడు.

స్వార్థం అనే పదాన్ని దగ్గరకు రానీయకుండా, రాజకీయ పదవులకు ఏనాడూ పాకులాడ కుండా, కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైనా, ఎదిరించి ధైర్యంగా నిర్మోహమాటంగా నిల బడటం ఆయనకే చెల్లింది. సంస్థా నాలలో స్వాతంత్ర్య యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించక పోవడా న్ని అవమానంగా భావించి, పోరాడి సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభింప చేసిన ఘనత ఆయనదే. హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించిన కృషీవలుడు ఆయన. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి, ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించిన గొప్పతనం ఆయనదే. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షు లయ్యారు. ఆయనే పోరాట పటిమ కు, కార్యదీక్ష తకు నిలువుటద్దంగా నిలిచిన యోధుడు కాటం లక్ష్మీ నారాయణ.



కాటం లక్ష్మీనారాయణ (సెప్టెంబరు 19, 1924 – ఫిబ్రవరి 25, 2010) రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19 న జన్మించారు. అయన తాత కాటం నారాయణ స్థానిక జమీందా రుల అకృత్యాలను ఎదిరించిన ధైర్యవంతులు. తాత పేరుతో పాటు ధైర్య సాహసాలు కూడా పుణికి తెచ్చు కున్నారు. 1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు చేసిన సందర్భంలో నైజాము పోలీసులు బూర్గుల రామకృష్ణారావును, లక్ష్మీనారా యణను అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మినారాయణ బూర్గుల రామకృష్ణారావుని గురువు గా బావించారు.

పోలీసులు లక్ష్మినారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచా రు. తర్వాత లక్ష్మినారాయణ న్యాయవిద్య పూర్తి చేసి బూర్గుల వారి వద్దనే జూనియర్ లాయర్ గా చేరారు. బూర్గుల తో పాటు అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఆనాటి సామాజి క సమస్యలలో కూడా పాలు పంచు కున్నారు. నిజాం ప్రభుత్వ ఆజ్ఞలను దిక్కరించి హింది పాఠశాలను స్థాపించాడు. ఖాది వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాతు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మి నారాయణ హైదరాబాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రదాన కార్యదర్శిగా పనిచేశారు. లక్ష్మి నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యం అయింది.

నిజాం పాలన అంతమై, నూతన రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో "జనత" పేరుతో ఒక పత్రికను ప్రారంబించారు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయ బుల్లా ఖాన్తో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం ఇప్పు డితనికి బాగా ఉపకరించింది. అంతే గాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు."తెలుగు భూమి" అనే మరో పత్రికను 1969లో ప్రారంబించారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షు లయ్యారు. 1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంది కూడా రావడం విశేషం. లక్ష్మి నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి.

స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మి నారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నిజాం పాలిత ప్రాంతాల యోధులకు ఆ అవకాశం రాలేదు. దీనిపై లక్ష్మినారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం అంగీకరిం చక పోవడంతో లక్ష్మినారాయణ " తెలంగాణ సమర యోధుని సత్యా గ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో వేసుకుని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు. ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ఈ అంశాన్ని ప్రచురించాయి. దాంతొ ఇందిరా గాంధి లక్ష్మిణాయణను పిలిపించి కారణం అడగగా..... " సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తున్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర్య యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీ శులతోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. 15 ఆగస్టు మాకు స్వాతంత్ర్య దినం కాదా? హైదరా బాదు విముక్తి జరిగిన సెప్టెంబరు 17 ను స్వాతంత్ర్య దినంగా జరుపుకో మంటారా? ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీ యులు కారా? అవునా? కాదా? ముందు ఇది తేల్చండి? " అని సూటిగా, ధైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించి యోధుడు లక్ష్మి నారాయ ణ.

దాంతో సంస్థానాలలోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం. నేటికీ ప్రామాణిక గ్రంథంగా ఉన్న 844 పేజీల హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించారు... దాన్ని అప్పటి భారత రాష్ట్ర పతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి. అంజ య్య, కాసు బ్రంహానంద రెడ్డి, భవనం వెంకట్రామ రెడ్డి, నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. అయన నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధి పతులు, స్వాతంత్ర సమర యోధు లు, దలైలామ వంటి వారు కూడా పాల్గొనే వారు. ఆ మహా యోధు డు 2010 వ సంవత్సరం ఫిబ్రవరి 25 నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

# విజేత ఆప్

దేశంలో ప్రజాస్వామిక విధి విధానాలు నియమబద్ధంగా సాగిపోతే సుప్రీంకోర్టు పదే పదే జోక్యం చేసుకోవలసిన అవసరం తలెత్తదు. గత కాంగ్రెస్ పాలకులకు మించిపోయి కేంద్రంలోని బిజెపి సారథులు రాజకీయ పాచికలాట ఆడుతున్నారు. మితిమించిన స్వప్రయోజన కాండకు తెగబడుతున్నారు. ఆ క్రమంలో రాజ్యాంగ వ్యవస్థలను



హద్దులు మీరి దుర్వినియోగం చేస్తున్నారు. అందువల్ల ప్రజాస్వామ్య సరళిలో అడుగడుగునా న్యాయ స్థానాల జోక్యం అవసరమవుతున్నది. మామూలుగా పద్ధతి ప్రకారం జరిగిపోయి వుండవలసిన ఘట్టాలను జరిపించుకోడానికి కూడా బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించక తప్పడం లేదు. ఎన్నికల్లో ప్రజలిస్తున్న తీర్పులను కూడా బిజెపి గౌరవించకపోడం వల్లనే ఇలా జరుగుతున్నది. గత డిసెంబర్ 4న జరిగిన ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 250 స్థానాల్లో 134 గెలుచుకొని ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) తిరుగులేని విజేతగా అవతరించినా దానికి మేయర్ పదవి దక్కడానికి రెండున్నర మాసాలు పట్టింది.

అది కూడా సుప్రీంకోర్టు కలుగజేసుకొని 24 గం.ల్లో మేయర్ ఎన్నిక తేదీ ప్రకటించాలని తిరుగులేని ఆదేశాలు ఇచ్చిన తర్వాతనే జరిగింది. ఆలోగా కేంద్ర పాలకులు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆడిన నాటకానికి మేయర్ ఎన్నిక ఘట్టం 3 సార్లు వాయిదా పడింది. ఎన్నికల్లో ఆప్ తర్వాత స్థానాన్ని సాధించుకొన్న బిజెపి 116 స్థానాలను గెలుచుకొన్నది. కాంగ్రెస్‌కు కేవలం 9 సీట్లే వచ్చాయి. బలాబలాల్లో స్పష్టంగా ఇంత తేడా కనిపిస్తున్నప్పుడు మేయర్ పదవి కోసం బిజెపి ఆరాటపడడం బొత్తిగా అర్థం లేని పని. అడ్డ దారులు తొక్కి దొడ్డి దారిలో అధికారం పొందాలనే కుటిల యత్నమే తప్ప అది మరొకటి కాబోదు. గోవా తదితర అనేక చోట్ల ఇవిఎంలలో ఓటు మీట శబ్దం సద్దుమణగక ముందే బలాబలాలను తారుమారు చేయించి విజేతల చేతికి అధికారం దక్కకుండా చేసిన ఘనత బిజెపిది. అదే విద్యను ఢిల్లీ మేయర్ పదవి విషయంలోనూ ప్రయోగించబోయి అది చతికిలబడింది. తీరా సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత మేయర్ ఎన్నికలో జరిగిన అసాధారణ ఆలస్యానికి ఆప్ ఎత్తుగడలే కారణమని ఎదురు దాడికి దిగింది.

మేయర్ పదవికి తక్షణమే ఎన్నిక జరిపించాలని ఆదేశించిన సుప్రీంకోర్టు అదే సమయంలో లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులు ఓటు చేయడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాలే ఎన్నికల్లో తేలిన బలాబలాల మేరకు బుధవారం నాడు ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ మేయర్‌గా ఎన్నిక కావడానికి తోడ్పడ్డాయి. లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన సభ్యుల చేత ఓటు వేయించడం ద్వారా ప్రజల తీర్పును తారుమారు చేయడానికి బిజెపి కుట్ర పన్నినందునే మేయర్ ఎన్నిక మూడు సార్లు వాయిదా పడింది. ఎట్టకేలకు జరిగిన ఈ ఎన్నికతో ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌పై 15 ఏళ్ళుగా తాను అనుభవిస్తూ వచ్చిన ఆధిపత్యాన్ని బిజెపి కోల్పోక తప్పలేదు. ఢిల్లీ రాష్ట్ర అధికారంతో పాటు కార్పొరేషన్ అధికారాన్ని కూడా అది వదులుకోవలసి వచ్చింది. ఇందుకు కారణం ఆప్ పాలనలోని మంచి కొంత అయితే ఎన్ని ఎదురు దెబ్బలు తగులుతున్నా వెనుకాడకుండా బిజెపి కొనసాగిస్తున్న ప్రజాస్వామ్య విద్రోహ పోకడలు మరి కొంత కారణమని అంగీకరించక తప్పదు. ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తన అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు వంటి 'మోడీ డబులింజిన్ పాలన' నినాదాన్ని వినిపించింది.

ఆప్ 'కేజ్రీవాల్ ప్రభుత్వం, కేజ్రీవాల్ కార్పొరేటర్' అనే నినాదాన్ని ఇచ్చింది. అరవింద్ కేజ్రీవాల్ విజయవంతంగా అమలు పరుస్తున్న ఢిల్లీ మోడల్ పాలన ఈ ఎన్నికల్లో ఆప్‌కి ప్రజల మద్దతును విశేషంగా సమీకరించింది. మొహల్లా స్థాయిలో చెత్త తొలగింపును పకడ్బందీగా జరిపిస్తామని చేసిన వాగ్దానం బాగా పని చేసింది. ఢిల్లీ రాష్ట్ర పాలనలో భాగంగా మొహల్లా స్థాయి దవాఖానాల నిర్వహణ ఆప్‌కి ఇంతకు ముందే మంచి పేరు తెచ్చింది. అలాగే కోటి 10 లక్షల మంది జనాభా వున్న ఢిల్లీ మహా నగరంలో ప్రాథమిక పాఠశాలలను ఆప్ తీర్చి దిద్దిన తీరు దానికి ప్రజల నుంచి ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. మునిసిపల్ ఎన్నికల్లో ఆప్ విజేతగా అవతరించిన వెంటనే కేజ్రీవాల్ మాట్లాడుతూ ఎప్పటి మాదిరిగానే ప్రధాని మోడీ ఆశీస్సులను అర్థించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆయన ఇదే పని చేశారు. కాని కేంద్రం నుంచి ఆప్‌కు ఎటువంటి సహకారమూ లభించకపోగా మేయర్ పదవి దక్కకుండా చేయడానికి బిజెపి పన్నిన పన్నాగం గమనించదగినది. ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలకు మేలు చేస్తూ వారిని నమ్ముకొన్న వారికి విజయం తప్పదని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు, మేయర్ పదవి చివరికి ఆప్‌కే దక్కిన తీరు నిరూపించాయి.

# సముద్ర తీరానికి తూట్లు!

తుపానులు,అల్పపీడనాల సమయంలో అలల ఉధృతితో సముద్ర తీరానికి తూట్లు పడుతోంది.కాకినాడ జిల్లా యు.కొత్త పల్లి మండలం ఉప్పాడ వద్ద ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది.కోతతో పలు గృహాలు సముద్రంలో కలుస్తున్నాయి. తీరాన్ని కాపాడేందుకు రాష్ట్రంలోనే మొదటిసారిగా తాము చేసిన జియోట్యూబ్ టెక్నాలజీ అలల తాకిడికి



పూర్తిగా దెబ్బతింది.దీంతో, ప్రకృతి వైపరీత్యాల సందర్భాల్లో తీరప్రాంత ప్రజలు భయంతో వణికిపోతున్నారు.ఎప్పుడు ఏ ప్రమా దం ముంచుకొస్తుందోనని తల్లడిల్లుతున్నారు.యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరం క్రమంగా కనుమరుగవుతోంది. గతంలో పేతారు,తిత్లీ,ఫణి,హెలిన్ వంటి తుపానుల సమయంలో ఉప్పాడ, కోనపాపపేట, సూరాడపేట తదితర గ్రామా ల్లో వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి.గడిచిన 50 ఏళ్లలో ఇక్కడ తీరం కిలో మీటరుకు పైగా ముందుకు చొచ్చు కొచ్చింది.ఫలితంగా 1,500 వరకూ ఇళ్లు,పలు దేవాలయాలు,ప్రభుత్వ భవనాలు సైతం సముద్రంలో కలిసి పోయాయి. 500 ఎకరాల పైబడి వ్యవసాయ భూమి కనుమరుగైందని స్థానిక మత్స్యకారులు తెలిపారు.18 సంవత్సరాల క్రితం 2004 డిసెంబర్‌లో వచ్చిన సునామీ కారణంగా ఈ ప్రాంత ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు.బీచ్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. తీరప్రాంతం కోతకు గురికాకుండా ఉప్పాడ శివారు కొత్తపట్నం నుంచి బర్మా కాలనీ వరకూ 200 మీటర్ల పొడవున 2005 మార్చిలో కోటి రూపాయలతో ఆర్ అండ్ బి అధికారులు పెద్ద పెద్ద బండరాళ్లను వేశారు. అయినా, సముద్రపు కోతను నివారించలేకపోయారు.ఈ నేపథ్యంలోనే అప్పటి కేంద్రం మంత్రి ఎం.ఎం.పళ్లం రాజు హయాంలో రూ.14 కోట్లతో 1.53 కిలోమీటర్ల పొడవున 2007లో జియోట్యూబ్‌ను నిర్మించారు.దీంతో,తీర ప్రాంతం కోతను కొంతకాలం పాటు నివారించగలిగారు.ఖైముక్,నీలం తుపానుల సమయ ంలో జియోట్యూబ్ ఈ తీరాన్ని కోత నుంచి కాపాడింది.అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడంతో ప్రస్తుతం ఇధి ధ్వంసమైంది.కాకినాడ నుంచి ఉప్పాడ వరకు సుమారు 15 కిలోమీటర్ల పొడవునా బీచ్ రోడ్డు ఉంది.మాయాపట్నం నుంచి కాకినాడ వైపు బీచ్ రోడ్డు గుండా సుమారు ఒక కిలోమీటరు పొడవున సముద్రకోత నివారణకు బండరాళ్లు,రెండు వేల సిమెంటు దిమ్మలు డంప్ చేశారు. అయినా, సముద్ర కోతను అడ్డుకోలేకపోయారు.

# శివాజ స్ఫూర్తితో కెసిఆర్ భారత విముక్తి పోరాటం

**శివాజీ ఆశయాలతో ముందుకు సాగుతున్నాం: వేముల**

**నిజామాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** భారతావని విముక్తి కోసం, ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఛత్రపతి శివాజీ అనుసరించిన విధానాలను స్ఫూర్తిగా తీసుకున్న సీఎం కేసీఆర్ వాటిని కొనసాగిస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.శివాజీ స్ఫూర్తితో ఒక్కడే ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రం సాధించిన దార్శనిక నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. తెలంగాణలో నేడు పుష్కలంగా సాగు నీరు, కరెంట్, పాడి పంటలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముప్కాల్ మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహా స్వామి విగ్రహ ప్రతిష్టాపన, వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు.

అఖండ భారతమే ధ్యేయంగా 10 మంది సైనికులతో బయలుదేరిన ఛత్రపతి శివాజీ చరిత్ర పుటల్లో నిలిచిపోయారని కొనియాడారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల వస్తున్న మార్పు పై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. అనంతరం మంత్రి వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వెంట పలువురు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# రాజయ్యకు మరోమారు కడియం కౌంటర్

**ఒళ్లు దగ్గర పెట్టుకోవాలంటూ పరోక్ష హెచ్చరిక**

**జనగామ,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్యకు మరోసారి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చురకలంటించారు. ఒకే వేదికపై కూర్చున్న రాజయ్యకు పరోక్షంగా చురకలంటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని, ప్రవర్తన, వ్యవహారం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 'వేల కళ్ళు మనల్ని చూస్తుంటాయి. ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలి. అప్పుడే ప్రభుత్వం పరువు, పార్టీ పరువు బాగుంటది. రేపు ఎన్నికలకు వెళ్తే ప్రజలే ఎదురొచ్చి ఓట్లేస్తారు' అంటూ రాజయ్యకు పరోక్షంగా విమర్శిం చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో పాటు ఇతర ప్రజాప్రతి నిధులు కూడా హాజరయ్యారు.

## కుక్కల నుంచి కూడా
# రక్షణ లేకుండా పోయింది

**కెసిఆర్ ప్రగతి భవన్ ఖాళీ చేయక తప్పదు: పాల్**

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** తనపై నమోదైన కేసుల విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ చెప్పారు. తనను చూసి తట్టుకోలేక తనపై ఉన్న పాత కేసులను తిరగదోడుతున్నారని



ఆరోపించారు. కామారెడ్డి రైతులకు న్యాయం చేశానన్న కేఏ పాల్.. కేసీఆర్ భయపడి తనను అరెస్టు చేయాలని చూస్తున్నారంటూ మండి పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లి పాత కేసులో తనను అరెస్ట్ చేయాలని చూస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ కల్లా కేసీఆర్ ప్రగతిభవన్ ఖాళీ చేస్తారని జోస్యం చెప్పారు. కనీసం కుక్కల నుంచి కూడా ప్రజలను కాపాడలేక పోతు న్నారంటూ సెటైర్ వేశారు. ఒక కామారెడ్డి కాదు తెలంగాణ రైతుల పక్షాన తాను నిలబడుతానని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారంటూ ఆరోపించారు. అప్పు చేసిన ఐదు లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణలో ఒక్కో కుటుంబానికి 10 లక్షల చొప్పున కేసీఆర్ నష్టం తీసుకొచ్చారన్నారు. తెలంగాణ, రైతు, అమరవీరుల ద్రోహి కేసీఆర్ అని మండిపడ్డారు. తనపై ఉన్న కేసుల విషయాల్లో తన అడ్వకేట్లు కూడా అమ్ముడుపోతున్నారని, అందుకే తానే అడ్వకేట్ అవుదామనుకుంటున్నానని కేఏ పాల్ చెప్పారు. సుప్రీంకోర్టులో తాను మూడు కేసులు ఫైల్ చేసున్నానని తెలిపారు. నన్ను నాశనం చేద్దామని చూసిన వారు ఎవరూ లేరని అన్నారు.

# ఆశా వర్కర్లకు వైద్యం అందడం లేదు

**ప్రమాదంలో గాయపడ్డ వారిని పట్టించుకోవడం లేదు**

**ఆందోళనకు దిగిన ఆశావర్కర్లు**

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** బాలాపూర్ పీహెచ్‌సీ సెంటర్‌లో ఆశావర్కర్లు ఆందోళన దిగారు. తమ వారికి మెరుగైన వైద్యం అందించడం లేదంటూ నిరసన చేపట్టారు. బాలాపూర్ షాహినగర్ లో జరిగిన ఆటో బోల్తా పడిన సంఘటనలో తీవ్ర గాయాలై.. చికిత్స పొందుతున్న కవిత, సుమలత అనే ఆశావర్కర్లను వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదంటూ ఆందోళనకు దిగారు. బాలాపూర్ లోని షాహినగర్‌లో సర్వేకోసం ఒక ఆటోలో 10 మందిని ఎక్కించి పంపించారని, ఉన్నట్టుండి ఆ ఆటో బ్రేక్ ఫెయిలై.. బోల్తా పడిందని ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో 10 మందికి గాయాల య్యాయని, ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అయితే.. అక్కడ కూడా పట్టించుకోకపోవడంతో సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించారని, అక్కడా సరైన ట్రీట్ మెంట్ చేయడం లేదని ఆశావర్కర్లు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నాటిప్రమాద ఘటనలో గాయపడ్డ కవిత ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, వాళ్ల కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారని ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న తమనే డాక్టర్లు పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు. గాయపడ్డ ఆశావర్కర్లకు మెరుగైన వైద్యం అందించాలని లేకపోతే ఇక్కడే కూర్చుంటామని ఆందోళనకు దిగారు. విషయం తెలిసి డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత అక్కడకు వెళ్లారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం చేయిస్తామని, సమస్య ఏదైనా ఉంటే పేపర్ పై రాసి ఇవ్వాలని, దాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తానని చెప్పారు. డీఎంహెచ్ వో గీత వివరణకు సంతృప్తి చెందని ఆశావర్కర్లు.. సరైన వైద్యం చేయిస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని తేల్చి చెప్పారు.

# నగరంలో పెరుగుతున్న కుక్కల బెడద

**అంబర్‌పేట ఘటన తర్వాత ఫిర్యాదుల వెల్లువ**

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** నగరంలో కుక్కల బెడద రోజురోజుకూ ఎక్కువవుతోంది. దీంతో జీహెచ్ఎంసీ ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. కేవలం36 గంటల్లోనే15 వేల ఫిర్యాదులు వచ్చాయి. ఈ



లెక్కన చూసుకుంటే జీహెచ్ఎంసీ గంటకు 416 ఫిర్యాదులు అందుకుంది. అంబర్‌పేట బాలుడి ఘటన తర్వాత సిటీలో కుక్కల సమస్య మరింత తీవ్రమైంది. ఈ క్రమంలో గడిచిన రెండు, మూడు రోజులుగా తమ ప్రాంతంలో కుక్కల సమస్యపై నగరవాసులు జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు చేస్తున్నారు. జీహెచ్ఎంసీలోని 30 సర్కిళ్ల పరిధిలో ప్రతిరోజు 10 ఫిర్యాదులను సిబ్బంది అటెండ్ చేస్తున్నారు. అంటే రోజుకు అధికారులు 300 ఫిర్యాదులు మాత్రమే పరిష్కరిస్తున్నారు. ఐదు ప్రాంతాల్లో ఆపరేషన్లు చేసేందుకు జీహెచ్ఎంసీ షెల్టర్ హోమ్స్ ఉన్నా.. డైలీ 150 ఆపరేషన్లు మాత్రమే చేస్తుండడంతో సిటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదులపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని సిటిజన్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ అన్నారు. డివిజన్ల వారీగా కేసులు విచారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# కెసిఆర్ సారధ్యంలోనే సంక్షేమం : పసుపుబోర్డు పేరుతో అర్వింద్ మోసం

**బిజెపి నేతలను నిలదీయాల్సిందే: గంప గోవర్దన్**

**కామారెడ్డి,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతుండడంతో చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మండిపడ్డారు. రైతులను మోసం చేయడంలో, దేశ సంపదను అమ్ముకోవడంలో బీజేపీ ప్రభుత్వం నెంబర్ వన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. ఏళ్లుగా నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వం పట్టించుకోకుండా బోర్డు రాకుండా అడ్డుకున్నా రంటూ విమర్శించారు.

పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చిన ఎంపి ధర్మపురి అర్వింద్ జిల్లా ప్రజలను మోసం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి పార్టీ నాయకులకు ప్రజలతో పాటు టీఆర్ఎస్ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని



కేంద్రంలోని బీజేపీ మంత్రులే ప్రశంసిస్తున్నా రని అన్నారు. ఇక్కడి పథకాలను పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు దేశం సీఎం కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. దేశంలో కొత్త నాయకుడిని ఎన్నుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని అన్నారు. ఆ దిశగా సీఎం కేసీఆర్ కేంద్రంపై ఉద్యమం చేసేందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. అలాంటి కేసీఆర్‌పై ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇకపై ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్ట్‌లను నిర్మిస్తూ కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా, రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెడుతుండగా కేంద్రంలో ఉన్న బీజేపీ, మోదీ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని తీవ్రంగా మండిపడ్డారు.

# తెలంగాణలో అభివృద్ధి పనులకు పెద్దపీట

**వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

**బోథ్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ



దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అభివృద్ధికి నిధుల కొరత లేకుండా కెసిఆర్ చూసుకుం టున్నారని అన్నారు. ప్రధానంగా వంతెనలు, రోడ్లు, మంచినీటి ప్రాజెక్టులకు సిఎం కెసిఆర్ ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎనిమిదేండ్లలో తెలంగాణ ముఖచిత్రమే మారిపోయిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ జాతీయ రహదారి నుంచి కుంటాల జలపాతానికి వెళ్లే రహదారిలో రూ.3.30 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో ఎన్ని తిప్పలు పడ్డామో మనందరికీ తెలుసన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించిన పాపాన పోలేదని విమర్శించారు. సమైక్య రాష్ట్రంలో పడిన బాధలను గుర్తు చేసుకున్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, సకాలంలో ఎరువుల పంపిణీ, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా లాంటి అనేక పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూం ఇండ్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉత్తమ వైద్య సేవలు, విద్యారంగంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలు ఏర్పాటు చేశారని.. ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు.

# ఇంకెన్నాళ్లీ ఎదురు చూపులు.. మిగిలింది రెండేళ్లే?

(మొదటి పేజీ తరువాయి)

వేచి చూసినా, ఆమెకు తగిన ప్రాధాన్యత దొర్కాకపోవడంతో ఈనెల 23నా పార్టీకి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడంతో, మళ్ళీ ఆశా వాహులలో ఆశలు రేకెట్టాయి.

**బలమైన వర్గంగా పద్మశాలీలు**

జగిత్యాల పట్టణంలో బలమైన సామాజిక వర్గమైన పద్మశాలీలు, మున్నూరు కాపులు ఈ పదవికి మొదటి నుండి పోటీ పడుతున్నారు. అందులో 38వ వార్డు సభ్యురాలైన ఆడువాల జ్యోతి, పద్మశాలి వర్గం



నుండి తనకే పదవి దక్కాలని, స్థానిక రాజకీయ సమీకరణల మెర తనను అధిష్టాన వర్గం సంతృప్తి పరుస్తుందని ఆశిస్తుంది. గతంలో తెలుగుదేశం హయాంలో పద్మాశాలి వర్గం నుండి సిరిపురం గంగా పోషమ్‌కు తిక్కట్టు ఇచ్చినా, ప్రత్యక్ష ఎన్నికల్లో ఆయన ఓడిపోవడంతో ఈ వర్గానికి ఆ పదవి దక్కలేదు. మొన్నటికి మొన్న కూడా, అనూహ్యంగా బోగశ్రావణి భారాసలో చేరిన నెలలోపే కవితక్క చొరవతో, చైర్పర్సన్ పదవి దక్కించుకొన్నా, స్థానిక రాజకీయాలలో ఇమడలేక మూడేళ్లకే రాజీనామా చేశారు.

**పద్మశాలి మహిళకు చేజారిన తొలి అవకాశం**

గతంలో బ్రాహ్మణులు, వైశ్యులు, రెడ్డిలు, మున్నూరు కాపులు, ఇతర బీసీ వర్గాల వారు మునిసిపల్ ఛైర్మన్ పదవిని పొందారు. కానీ పద్మశాలీల నుండి మొదటి సారిగా ఈ పదవిని పొందిన బోగ శ్రావణి 3యెల్లకే రాజీనామా చేయడంతో, మళ్ళీ తమకే ఆ పదవి రావడం భావ్యమని, పద్మశాలీలు భావిస్తున్నారు. ఈ వర్గం నుండి ఇప్పుడున్న కౌన్సిలర్లలో అడువాల జ్యోతి మాత్రమే ఈ పదవికి పోటీ పడుతుంది. గతంలో ఆమె భర్త కూడా కౌన్సిలర్ గా ఉండడం, వాక్చాతుర్యం ఉన్న జ్యోతినే ఈ సారి ఆపదవికి ఎన్నుకోవాలని పద్మశాలి వర్గం ఎమ్మెల్యేపై ఒత్తడి తెస్తుంది. అలాగే ఎమ్మెల్సీ ఎల్ రమణ కూడా మద్దతు ఇస్తున్నట్లు చెప్పుకొంటున్నారు. ఆయన మాత్రం ఎవరైనా నావాళ్లే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

**నియోజకవర్గంలో అత్యికంగా మున్నూరు కాపులు**

ఇక మరో బలమైన మున్నూరు కాపు వర్గం నుండి ఇద్దరు కౌన్సిలర్లు పోటీ పడుతున్నారు. ఐనులో 41 వార్డు కౌన్సిలర్ సమిండ్ల వాణి, 33వ వార్డ్ కౌన్సిలర్ బండారు రజని, ఎన్నికల నాటి నుండి చైర్పర్సన్ పదవిని ఆశిస్తున్నారు. వీరిద్దరి భర్తలు గతంలో కాంగ్రెస్ నుండి కౌన్సిలర్లు గా గెలిచారు. గత అనుభవం దృష్ట్యా, చైర్పర్సన్ పదవి బీసీ మహిళకే కేటాయించడంతో, పార్టీలో చేరడానికి ముందే ఒక అవగాహనతో పార్టీలో చేరి, ఎమ్మెల్యే అభ్యర్థన మేరకే కౌన్సిలర్లుగా తమ భార్యలను పోటీలో ఉంచినట్లు ప్రచారం జరిగింది. కానీ అప్పుడు వీరికి ఆ పదవి దక్కలేదు. కనీసం ఇప్పుడైనా తమలో ఒకరికి ఆ పదవి ఇవ్వాలని వీరు కోరుతున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో మున్నూరుకాపుల సంఖ్య కూడా అధికంగానే ఉండడం, మరో 5,6 నెలలలో సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో అధిష్టానం కానీ, ఎమ్మెలే కానీ తమకే న్యాయం చేస్తారని వీరు భావిస్తున్నారు.

**మొదటిసారి ఒక అవకాశం ఒడ్డెరలకే ఇవ్వాలి**

ఈ ముగ్గురితో పాటు 7వ వార్డు కౌన్సిలర్ పల్లెపు రేణుక, వడ్డెర జాతికి రాష్ట్రంలో ఎక్కడా ప్రతినిధ్యం లేయందున, అనుకోకుండా వచ్చిన ఈ అవకాశం తమకే ఇవ్వాలని అధిష్టానం వద్ద విన్నవించుకొంటున్నారు. ఓటర్ల సంఖ్య రీత్యా ఒడ్డెర్లు తక్కువగా ఉన్నా, రాజకీయంగా పూర్తిగా వెనుకబడ్డ తమ జాతికి, ఈ చైర్పసన్ పదవి ఇవ్వడం వల్ల రాష్ట్రం మొత్తంలో బలమైన పాజిటివ్ సంకేతాలు వెళతాయని ప్రచారం చేసుకొంటున్నారు. కౌన్సిలర్ భర్త రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులుగా కూడా రార్ష్టమంతా పలుకుబడి, ఆర్థిక స్థితిగార్తులు కలిగిన నాయకుడు కావడం వల్ల తమకే ఆపదవి ఇవ్వాలని కోరుతున్నారు.

**మౌనంగా ప్రేక్షక పాత్రలో అధిష్టానం.**

జగిత్యాల రాజకీయాలలో జరుగుతున్నా మార్పులు, చేర్పులు, తిరుగుబాట్లు, అసంతృప్తుల విషయంలో అధిష్టాన వరాగమ్ ప్రేస?క పాత్ర వాస్హిస్తుంది. జగిత్యాల రాజకీయాలలో ఎప్పుడు చురుకుగా ఉండే కవితక్క కూడా ఈ సారి మౌనంగా ఉంటున్నారు. ప్రస్తుతం మరో బలమైన వైశ్య సామాజిక వర్గానికి చెందిన గోలి శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ గా ఉంటూ, తాత్కాలిక ఛైర్మన్ గా ఆకొనసాగుతున్నాడు. గత 40యేళ్లలో మొదటిసారిగా వైస్ ఛైర్మన్ పదవి మైనార్టీలకు కాకుండా మెజారిటీ విఅర్గానికి ఇచ్చి, ఎమ్మెల్యే సాహసమే చేశాడని అనుకొన్నారు. ఆ సాహసమే ఈనాడు వైశ్యులకు ఛైర్మన్ పదవిని కట్టబెట్టింది. ఎలాగూ మరో 5,6 నెలలో ఎమ్మెల్యే ఎన్నికలు రాబోతున్నాయి కాబట్టి, అప్పటి వరకు ఇలాగే తాత్కాలిక ఛైర్మన్ తో కాలం గడిపి, ఆ తరువాత చూసుకోవచ్చనే అభిప్రాయంలో ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తుంది.

**ఇలాగే కొనసాగిస్తే పోలా?**

ఇప్పుడు ఒక వర్గాన్ని దగ్గరకు తీసుకొంటే, మరో వర్గం దూరం అవుతుందేమో అనే ఆందోళన కూడా పార్టీ వర్గాలలో ఉందని అనుకొంటున్నారు. ఈ ఆశావాహులను ఇలాగే బూడిరికిస్తూ, ఎలాగో ఒలాగా ఈ ఎన్నికలు పూర్తైతే, ఆతరువాత మిగిలిన సంవత్సర కాలనికి అంతగా పోటీ ఉండక పోవచ్చని, అప్పుడు ఎవరో ఒకరికి ఈ పదవి ఇవ్వవచన ఆలోచన, ఈ మౌనం వెనుక వుండవచ్చని కొంతమంది కౌశిలర్లు భావిస్తున్నారు. ఎమ్మెల్యేకు అతి దగ్గరిగా ఉండే వారి సూచనల మేరకే, గోలి శ్రీనివాస్ ను మరో ఆరు నెలలపాటు ఛైర్మన్ గా కొనసాగించ వచ్చానే ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఏది ఏమైనా, మున్సిపల్ ఛైర్పసన్ ఎన్నిక అనేది పూర్తిగా ఎమ్మెల్యే ఇష్టానుసారమే నిర్ణయించబడనున్నా, అసంతృప్త కౌన్సిలర్లను సంతృప్తి పరచడానికి పెద్ద మొత్తంలోనే డబ్బులు చేతులు మారడానికి ఆణి ఏర్పాట్లు జరిగినట్లు, ఎమ్మెల్యే ఆదేశాల కొరకే ఆశావాహులు ఎదిరి చూస్తున్నట్లు తెలుస్తుంది.

# ప్రోటోకాల్ వివాదంలో తొలగించిన శీలాపలకాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోటోకాల్ పాటించకపోవడం విచారకరమని, మంత్రి, ఎమ్మెల్యే ల ముందే నేను ఈ విషయాన్ని ప్రస్తావించడం జరుగుతుందని ఐనా అన్నారు. ఆతరువాత మంత్రి దైవ దర్శనం చేసుకోకుండానే అక్కడి నుండి వెళ్ళిపోయారు. తదుపరి అధికారు ఆ శీలాపలకాలను తొలగించి, పక్కన పెట్టారు. ఈ శిలా పలకాల పై ఈ ప్రాంతానికి సంబందంలేని ప్రజా ప్రతినిధుల పేర్లు కూడా చేర్కారు. ప్రణాళిక బోర్డ్ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, దామోదర్ రావు, శాసన మండలి సభ్యులు కూర రఘోత్తమ్ రెడ్డి ల పేర్లు ఈ శీలాపలకాలపై ఉండడంలోని ఔచిత్యమేమితో అధికారులకే తెలియాలని ఇక్కడి ప్రజాప్రతినిధులు చర్చించుకొంటు న్నారు. ఈ అభివృద్ధి పనులలో వీరి ప్రమేయం ఏమిటో కూడా ప్రశ్నా ర్థకమే. ఎవరినీసంతృప్తి పరచడానికి, ఎవరి ఒత్తడి మేర ఈ పేర్లు చేక్కారో అధికారులే చెప్పాలని స్థానిక నాయకులు గుసగుసలాడు తున్నారు.
ఎంతో ఆనందంగా ముగియాల్సిన భూమిపూజ కార్యక్రమం హడావిడిగా, అసంతృప్తులతో, విమర్శల మధ్య అర్ధాంతరంగా ముగిసింది.



# కెసిఆర్ వచ్చాకనే దేవాలయాలకు వైభవం

**కొమ్మాలలో రాజగోపుర ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి**

**వరంగల్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండ లంలో ప్రసిద్ధిగాంచిన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రాజగోపురం శిఖర ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాశ్, స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాలలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్టాపన వేదపండితుల సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ వచ్చాకే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ' యాదాద్రి మహిమాన్విత క్షేత్రంగా మారింది. ఇదే తరహాలో పాలకుర్తి నియో జకవర్గంలోని దేవాలయాలను కూడా పునరుద్ధరిస్తూ పూర్వ వైభవాన్ని తెస్తున్నాం. ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామని ' వెల్లడించారు. ప్రజల్లో భక్తి ప్రపత్తులు పెరిగి, ప్రజల్లో సాత్విక లక్షణాలు పెంపొందాల్సిన అవసరం ఉందని, భక్తి భావంతో సమాజంలో శాంతి ని నెలకొల్పవచ్చని అన్నారు. స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరగా సానుకూలంగా స్పందించారు. మాస్టర్ ఎలాన్ సంబంధిత అధికారులతో చేయించి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ, మండల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో చేరికల జోరు

**మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** సూర్యాపేటలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరేందుకు మొగ్గుచూపు తున్నారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ లో చేరిన కౌన్సిలర్ విక్రమ్ బాటలోనే మరో కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మ సాగర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి జగదీశ్ రెడ్డిసమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్ రెడ్డి, ఐఎన్టీయూసీ జాతీయ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ రెడ్డి,



జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే రషీద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, పట్టణ నాయకుడు జమాల్ బాబా, పుట్ట రవీందర్ రెడ్డి, అమర్నాథరెడ్డి తో పాటు పలువురు చేరారు. వీరి బాటలోనే మరి కొంతమంది కాంగ్రెస్ ,బీజేపీలకు చెందిన కౌన్సిలర్లు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమా చారం. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు జహీర్, మడిపల్లి విక్రమ్, నాయకులు బైరు వెంకన్న, గుడిపుడి వెంకటేశ్వర రావు, సయ్యద్ సలీం, మీలా వంశీ, బైరబోయిన శ్రీనివాస్, పల్స వెంకన్న పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రాజశేఖర్ సమయస్ఫూర్తి

**సిపిఆర్‌తో గుడెపోటుకు గురైన వ్యక్తికి ప్రాణదానం**

**హైదరాబాద్,ఫిబ్రవరి24(ప్రజామంటలు):** సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ రాజశేఖర్‌ను సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర అభినందించారు. శుక్రవారం ఎల్బీ నగర్ ప్రాంతానికి చెందిన బాల రాజు అనే వ్యక్తి ఆరం ఘర్ చౌరస్తా వద్ద ఉన్నట్టుండి గుండె పోటుతో




కుప్పకూలాడు. దీంతో అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ కాని స్టేబుల్ రాజ శేఖర్ అతనికి సీపీఆర్ చేశాడు. అనంతరం ఉన్నతాధి కారుల సూచనల మేరకు అతడిని వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించాడు. సకా లంలో వైద్య సహాయం అందడంతో బాధితుడు ప్రాణాలతో బయట పట్టాడు. ప్రస్తుతం అతడు క్షేమంగా ఉన్నాడని వైద్యులు తెలిపారు. సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్ సమయస్ఫూర్తిని అభినందిస్తూ సైబర్‌బాద్ సీపీ రివార్డును అందజేశారు. సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ హర్షవర్ధన్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస నాయుడు, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు కానిస్టేబుల్‌ను అభినందించారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

**మెట్ పల్లి ఫిబ్రవరి 23 (ప్రజా మంటలు):** టీయు డబ్ల్యూజే (ఐజేయూ) మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరం కోసం నరసయ్య ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఆకస్మికంగా మరణించిన సీనియర్ విలేకరి (ఈనాడు) దినపత్రిక వరధ రాజన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని



టియూ డబ్ల్యూ జే (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో రాజన్ సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... రాజన్ తన ముప్పై సంవత్సరాల విలేకరి వృత్తిలో నిస్వార్థంగా విధులు నిర్వర్తించారని ఆయన కుటుంబానికి ప్రతి విలేకరి మిత్రుడు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమ్మద్ హుస్సేన్, గోరుమంతుల నరేందర్, కృష్ణ, షాబీర్ హుస్సేన్, దాసం కిషన్, నాంపల్లి నమ్మాద్రి, సంజీవ్, విజయ భాస్కర్, గంగ శ్రీనివాస్, ఆదిల్ పాషా, హేమాద్ పాషా, సాజీద్,అజీమ్, అజీజ్, జంగ విజయ్, అమ్ముల ప్రవీణ్, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఐక్యతే లక్ష్యం

**మల్లపూర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జిల్లా యాదవులలో చైతన్యం తీసుకువచ్చి యాదవులలో ఐక్యత తీసుకురావడమే లక్ష్యంగా అఖిల భారత యాదవ మహాసభ పని చేస్తుందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గనవేని



మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం వేంపల్లి యాదవ సంఘ భవనంలో యాదవ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... యాదవులంతా ఏకమై రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించి రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సంఖ్య బలం ఉన్నా.యాదవులు వెనకబడి ఉన్నారని జనాభా ప్రతి పాధికనా నామినేటెడ్ పదవులలో యాదవులకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, బజారు మదన్ యాదవ్, జక్కుల రంజిత్ యాదవ్, వేల్పుల గంగాధర్ యాదవ్, రవి యాదవ్, బజారు శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు ఆరోగ్య కేంద్రాన్నీ వినియోగించుకోవాలి

**మెట్ పల్లి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జగ్గాసాగర్ ప్రాథమిక



ఆరోగ్యకేంద్ర సిబ్బంది ఏ ఎన్ఎం లు, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. కేసీఆర్ కిట్ అందజేసారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పిహెచ్సి ల ఆశవర్కర్, ఏఎన్ఎం, సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. 102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల మండల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులుగా షేక్ సాధిక్ నియామకం

**కోరుట్ల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల మండలం కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులుగా పైడి మడుగు గ్రామానికి చెందిన షేక్ సాదిక్ నియమితులయ్యారు.. కోరుట్ల జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు నియామక పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా షేక్ సాదిక్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలుపుతూ, కోరుట్ల కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షులుగా నియామకం అయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ , జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం,కొంతం రాజం,తిరుమల గంగాధర్ లకు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీం, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా, గాజర్ల సురేష్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలనను తరిమికొట్టాలి

- **నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీళ్లు అన్నారు, ఎక్కడ?**

**నర్మెట్ట పిబ్రవరి 24 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ప్రజా గోస-బిజెపి భరోసా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ లో భాగంగా నర్మెట మండల కేంద్రంలో పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, చిర్ర తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఇప్పలగడ్డ గ్రామంలో ధరావత్ వినోద్ అధ్యక్షతన, శక్తి కేంద్రాలలో కార్నర్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధితులుగా రాష్ట్ర నాయకులు ముఖ్కెర తిరుపతి రెడ్డి మరియు మాజీ జిల్లా అధ్యక్షులు కేవీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇవ్వకుండా రైతుల దగ్గర ఉన్న భూములను అలాగే హిందూ దేవాలయ భూములను కూడా అమ్ముకుంటుంది. హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా చేస్తుందని అని అన్నారు. అలాగే తెలంగాణ లో రైతులకు నీళ్లు లేక, పంటలు పండక పశువులను అమ్ముకుంటున్న దుస్థితి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉందని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించాడు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఇబ్బందితో మద్దతు ధర కొనుగోలు లేక పశువులను అమ్ముకొని, ఆత్మహత్యలు చేసుకుంటుంటే పంజాబ్ లో తన జాతీయ రాజకీయాల కోసం పంజాబ్ రైతులకు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నాడని అన్నారు. కేంద్రంలో వచ్చే ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రగల్భల పలుకుతున్నారు. ఈ ప్రభుత్వం ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే అని అన్నారు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలను ఎత్తేశారు, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు, నాణ్యమైన విత్తనాలు ఇస్తానని ఇవ్వలేదు. అందుకోసం రైతులందరూ ఆలోచించండి అని అన్నారు. నరేంద్ర మోడీ రైతులకు రెట్టింపు ఆదాయం చేయాలని 2014లో యూపిఏ ప్రభుత్వంలో వరి కి 1,270 రూపాయలు మద్దతు ధర ఉంటే ఈరోజు 2,140 రూపాయల మద్దతు ధరను చేశారని అన్నారు. అలాగే పత్తికి 3,800 రూ: ఉంటే ఇప్పుడు 6,500 రూపాయల మద్దతు ధర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేశారని అన్నారు. అలాగే 18 రకాల పంటల మద్దతు ధరను పెంచి రైతులకు బాసటగా నిలుస్తున్నాడని అన్నారు. అలాగే డిఎపి, యూరియాలకు దాదాపు సంవత్సరానికి ?20,000 సబ్సిడీ ఎరువులను అందిస్తున్నాడని అన్నారు. కిసాన్ సమ్మన్ పేద



రైతులకు 8000 రూపాయల సహకారం అందిస్తున్నాడని అన్నారు. వ్యవసాయాన్ని ఆదుకోవాల్సిన నదుల అనుసంధానాన్ని చేపట్టాడు. రైతులకు ఫసల్ బీమా ద్వారా ఆదుకోవాలని పథకాన్ని తీసుకొస్తే ఈ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అందకుండా చేస్తుందని అన్నారు. అందుకే రైతులు ఈసారి తెలంగాణలో బీజేపీ ని ఆదరించండి. డబుల్ ఇంజన్ సర్కార్ తెచ్చుకుందమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, భూత్ అధ్యక్షులు పాతూరి సత్యనారాయణ, దేవేందర్, ఆంజనేయులు, బిజెపి మండల కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, చెవుల రాజు, కొమురవెల్లి, బిజెపి సీనియర్ నాయకులు హరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటయ్య, జహంగీర్, నరసింహ, రాజు, శేఖర్, ముఖేష్, సాంబయ్య, గ్రామాల ప్రజలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెషర్స్‌కు పెద్దపీట టీం ప్లీజ్ ఎడిటర్ సర్వే

- (శ్రీ నర్సన్)
- (ప్రజామంటలు బ్యూరో)

కంపెనీల ఉద్యోగార్తుల సర్వే సంస్థ ఎడిటర్ టీం లీప్స్ ప్రకారం భారతీయ కంపెనీలన్నీ ఫ్రెష్ అభ్యర్థులకు పెద్దపీట వేస్తున్నాయి. సంస్థ సర్వే వివరాలను 2023 సంవత్సరానికి గాను ఒక నివేదిక ద్వారా ప్రవేశపెట్టింది. కంపెనీలు



ఉద్యోగాస్తుల కెరీర్ ఔట్లకును సర్వే సవివరంగా వివరించింది. ఈ సర్వే ప్రకారం భారతీయ కంపెనీలు 62 శాతం కంపెనీలు ఫ్రెష్ గ్రాడ్యుయేట్లకు పెద్దపీట వేస్తున్నాయి. ఆయా కంపెనీలు తమ ఉద్యోగాలు భర్తీ 68 శాతం గా ఉంటుందని అంచనా వేశాయి. ప్రపంచ మందట ఆర్థిక మాంద్యం ఉన్నా కూడా కాల పరిస్థితులు ఆధారంగా చాలా కంపెనీలు ఫ్రెష్ అభ్యర్థులను క్యాంపస్ నియామకాల ద్వారా జరపాలని కోరుకుంటున్నాయి. క్లౌడ్ డెవలప్మెంట్ బ్యాంకింగ్ అసోసియేట్ సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ డేటా అనలిస్టు కంటెంట్ రైటర్ మైక్రోబయాలజిస్ట్ బయో మెడికల్ ఇంజనీర్లకు గాను కంపెనీలు అభ్యర్థులను మాత్రమే కోరుకుంటున్నాయి. ఇక సబ్జెక్టు పరంగా చూస్తే ఐటీ రంగ 67% స్టార్ తప్పులు 52 శాతం టెలి కంపెనీలు 51 శాతం ఫ్రెష్ అభ్యర్థులను కోరుకుంటున్నట్టు ఎడిట్ సర్వే వెల్లడించింది. నగరాల పరంగా 75% బెంగళూరు కోరుకుంటూ అగ్రస్థానంలో ఉంచి నిలిచింది. తర్వాత ఫ్రెష్ అభ్యర్థులను కోరుకుంటున్న నగరాలలో ఢిల్లీ ముంబై ఉన్నాయి. కాగా టీం ప్లీజ్ ఎడిటర్ సంస్థ అధ్యక్షుడు శంతను రోజ్ అభిప్రాయం ప్రకారం ఆయా కంపెనీలు తాజా పట్టభద్రులకు కోరుకుని కంపెనీలు తమ వనరులను ఆంగ్లంలో ఉపయోగపడేలా చేసుకుంటున్నాయని తెలిపారు. టీం ప్లీజ్ సంస్థ నీతి శర్మ ఈ నివేదికపై వ్యాఖ్యానిస్తూ




కంపెనీలు ఎక్కువగా ఫ్రెష్ అభ్యర్థుల కోసం చూడడం ఆసక్తికరంగా ఉందని విశ్లేషించారు. ఫ్రెష్ అభ్యర్థులు ఆశావాద దృక్పథంతో ఉండడానికి ఇది తోడ్పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

**టీం లీజ్ సంస్థ.**

ఈ సంస్థ అభ్యర్థుల అవకాశాలను వేస్తుంది యూనివర్సిటీలలో పలు కార్యక్రమాలు నిర్వహించి అభ్యర్థులకు మరియు యూనివర్సిటీలకు మధ్య కంపెనీలకు మధ్య నిలుస్తున్నది దాదాపు 16 రాష్ట్రాలలోని 40 విశ్వవిద్యాలయాలతో ఈ సంస్థకు అనుబంధం ఉంది. అంతేకాకుండా ఈ సంస్థ 9 భారతీయ భాషలలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నది. ఈ సంస్థకు దాదాపు 5000 కార్పొరేట్ సంస్థలతో అనుబంధం ఉంది. కాకుండా ఈ సంస్థ దాదాపు 200 డిగ్రీ డిప్లమా సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నది

# నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం

**జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** నెహ్రూ యువ కేంద్ర భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ జగిత్యాల జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం స్థానిక వర్తక సంఘ భవనంలో 250 మంది యువతతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్వైకే డిస్టిక్ యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు పాల్గొని నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ అనే అంశంపైన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతకు అవగాహన కలిగించారు. అదేవిధంగా యువతకు సంబంధించిన అంశాలను క్లుప్తంగా వివరించుటకు ఏర్పాటుచేసిన నెహ్రూ యువ కేంద్రం ఇండియా జీ-20 ప్రెసిడెన్సీ దాని ప్రాముఖ్యతను వివరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సాయిమదూకర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ.... ప్రపంచంలో లోనే మన దేశం అధికంగా యువత కలిగి ఉన్న దేశం అని అన్నారు, నేటి యువతకు వస్తున్న సాంకేతిక మార్పుల గురించి, అడ్వాన్స్ టెక్నాలజీకి సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి నూతన విజ్ఞానం పట్ల విద్యార్థులు సమగ్ర విజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కమలాకర్ పర్యావరణం పరిరక్షణ గురించి క్లుప్తంగా యువతకు దిశా నిర్దేశం చేశారు. మరో ముఖ్యఅతిథి అశోక్ రావు రిటైర్డ్ టీచర్ పాల్గొని జి20 అధ్యక్షత మరియు దాని యొక్క విశిష్టత తెలియజేశారు. కార్యక్రమం అనంతరం అతిథిలకు శాలువా మెమొంటో ఇచ్చి సత్కరించడం జరిగింది





ఈ కార్యక్రమంలో ఎన్వైకె యువజన వాలంటీర్ చింత అనిల్, రాపాక సాయి, మనవాడ నందు, పాదం మహేందర్, లవ కుమార్, సాయికిరణ్, రాజు, యువత విద్యార్థులు టీచర్లు లెక్చరర్లు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి మండలం లోని గొడిశాల వినయ్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొనీ నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

# రాయపట్నం మహా శివాలయంలో చోరీ

**ధర్మపురి ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** ధర్మపురి మండలం రాయపట్నం లోని మహా శివాలయంలో తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి




పాల్పడ్డారు. ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు ఆలయంలోని సీసీ కెమెరాను ధ్వంసం చేశారు. అనంతరం గర్భగుడి తలుపులను పగలగొట్టి, అమ్మవారి మెడలోని పుస్తెలతాడుతో పాటు, మరికొన్ని వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. హుండీని పగలగొట్టడానికి యత్నించిన దుండగులు హుండీ తెరుచుకోక పోవడంతో ఆలయం బయటే వదిలేసి పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆలయంలోని సీసీ కెమెరాల పుటేజి ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



ఈ నెల 25, 26 వ తేదీలలో ముంబై లో జరిగే ఆల్ ఇండియా ఎంఐఎం నేషనల్ కాన్ఫరెన్స్ సదస్సు కు బయలుదేరి వెళ్ళిన జగిత్యాల జిల్లా ఎంఐఎం అధ్యక్షులు యూనుస్ నదీమ్, పట్టణ కౌన్సిలర్ రజియొద్దీన్, పలువురు కరీంనగర్ ఉమ్మడి జిల్లా మజ్లిస్ నేతలు

# రావు పద్మను విమర్శించే హక్కు నీకు లేదు

**వేలేరు ఫిబ్రవరి24 (ప్రజామంటలు):** బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను విమర్శించే అర్హత ఎంపీటీసీ భర్తకు లేదని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు అన్నారు. శుక్రవారం మండలం లోని ఎర్రబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తమ వ్యక్తిగత స్వార్థం




కోసమే వేలేరు ఎంపీటీసీ బీజేపీకి రాజీనామా చేశారని నన్ను మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినప్పటి నుండి తనపై వ్యక్తిగత క్షకగట్టి తనను రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తున్నారని అన్నారు. గత రెండు రోజుల క్రితం మీరు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించింది వాస్తవం కాదా..? అదే రోజు హన్మకొండ లోని హరిత కాకతీయలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి వెళ్లింది నిజం కాదా అని ప్రశ్నించారు. మీరు బీజేపీ పార్టీ లో ఉంటూ బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన తీరు మండల ప్రజలకు తెలుసని అన్నారు. బీజేపీకి రాజీనామా చేసినప్పుడు మీ వెంట ఏ ఒక్క కార్యకర్త కూడా రాలేదని, అందరూ కార్యకర్తలు పార్టీ లోనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, కీర్తి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, మాలోతు రాజు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ జిల్లా కాశీబుగ్గ సుందరయ్య నగర్ లో దొంగల బీభత్సం. జాగిలాపు ఐలమ్మ (70) అనే వృద్ధురాలు రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి దూరిన దొంగలు ఒంటిపైన ఉన్న నగల కోసం తీవ్రంగా కొట్టడంతో వృద్ధురాలు మృతి. నగలను దోచుకొని వెళ్లిన దుండగులు.. శుక్రవారం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చిన బంధువులు. కేసు నమోదు, దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా
## చల్ గల్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 17 లక్షల 35 వేల నిధులతో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన గౌరవ సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,



జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... చల్ గల్ గ్రామంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి అందరికీ తెలియాలి. సీసీ, బిటి రోడ్లు కు 1 కోటి 30 లక్షలు, రైతు వేదిక కోసం 25 లక్షలు, మిషన్ భగీరథ 2 కోట్ల తో పైప్ లైన్, రైతు బంధు పథకం ద్వారా 10 కోట్లు రైతు ఖాతాల్లో జమ,రైతు మరణిస్తే ఎలాంటి పైరవీ లేకుండా 10 రోజుల్లో 5 లక్షల రైతు భీమా వస్తుంది. ఇప్పటివరకు చల్ గల్ గ్రామంలో 1 కోటి రూపాయలు రైతు భీమా వారి ఖాతాల్లో జమ అయ్యాయి. 744 కరెంట్ మోటార్ లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 165 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, 250 మందికి సీఎం సహాయ నిది చెక్కులను పంపిణీ, 586 మంది బీడీలు చేసే ఆడబిడ్డలకు పెన్షన్ అందిస్తున్నాం అని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం అమలు లేదని అన్నారు. ప్రతిపక్షాలు కుల మత రాజకీయాలు చేస్తూ ప్రజలను ఆగం చేస్తున్నారు. అసత్య మాటలు నమ్మవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మంద మకరంద్, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, డీఈఓ జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, ఎంపీడీవో రాజేశ్వరి ఎంఈఓ గాయత్రి, ఎమ్మార్వో నవీన్, ఎఈ రాజమల్లయ్య, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం
## కొండగట్టు అంజన్న ఆలయంలో చోరీ

**జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో చోరీ జరిగింది. ఎప్పటిలాగే గురువారం పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని తాళాలు వేశారు. శుక్రవారం ఉదయం తెరుద్దామని వచ్చి చూస్తే తాళాలు బద్దలు గొట్టి ఉండడం గమనించిన ఆలయ అర్చకులు ఆందోళనకు గురి చెంది అధికారులకు వెంటనే తెలియజేశారు. ఆ తర్వాత విషయం తెలుసుకుని రంగం లోకి దిగిన పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టగా సీసీ టివి



ఫుటేజ్ లో ముసుగులతో ముగ్గురు దొంగలు అగుపించారు. ఈ సందర్భంగా 15 కిలోల స్వామి వారి వెండి ఆభరణాలు అపహరించినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. డాగ్ స్క్వాడ్ తో ముమ్మర తనికీలు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకల రేపింది.

## మండుతున్న ఎండలు

**దారెత్తుతున్న జనాలు**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** ఎండకాలం ప్రారంభం ఫిబ్రవరి లోనే ఎండలు దంచికొడుతున్నాయి. తెల్లవారుజామున కొంచెం చలిగా ఉంటున్న



వాతావరణం పగలు కాగానే ఎండ వేడిమి సుర్రుమంటుంది. శుక్రవారం గాంధీ ఆసుపత్రి ఓపీ విభాగానికి వచ్చిన ఓ వ్యక్తి తిరిగి వెళ్తున్న సమయంలో బయట నిలిపి ఉంచిన స్కూటర్ సీటు ఎండ తీవ్రతకు బాగా వేడెక్కడంతో ...బాటిల్ లోంచి నీరు సీటుపై పోసి చల్లబరుస్తున్న దృశ్యం కనిపించింది. ఈసారి ఎండలు బాగా ఉంటాయని, వర్షాలమో తక్కువగా ఉంటాయన్న నిపుణుల అంచనాల పట్ల జనాలు కొంత ఆందోళన చెందుతున్నారు.

## 'ప్రింటర్స్ డే' సందర్భంగా రక్తదాన శిబిరం

**ఏర్పాటు చేసిన జగిత్యాల జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్**

**జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింటర్స్ డే పురస్కరించుకొని రక్తదాన శిబిరం భారతీయ బ్లడ్ బ్యాంకు నందు ఏర్పాటు చేయబడినది ఇట్టి కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు తెలుగేటి కిరణ్, ప్రధాన కార్యదర్శి బొలుసాని మల్లికార్జున్, కోశాధికారి భానుక మహేష్, ఉపాధ్యక్షులు ఎర్ర శివరత్నాకర్ మరియు సభ్యులు బండారి సంతోష్, ఎర్ర రమేష్, పెండం జలపతి, మస్తాన్, సుధాకర్, పోల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్

**మెట్ పల్లి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్నటువంటి 11 వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో 14 వ వార్డు లో శక్తి కేంద్రం ఇంచార్జ్ ధోనికెళ్ళ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా శీలం వేణు పాల్గొని వారు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల కోసం 18 గంటల శ్రమిస్తున్నారని భారతీయ జనతా పార్టీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారని గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలు కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి గ్రామాల్లో ఎల్ఈడి లైట్లు సీసీ రోడ్లు రైతు నివేదికలు వైకుంఠధామాలు లాంటి అభివృద్ధి పనులను కేంద్రం నిధుల వల్లే




ఏర్పాటు అవుతున్న విషయం అందరికీ తెలిసిందే కరోనా విపత్తు సమయాల్లో పేదలు ఎవరు ఆకలితో అలమట్టించోద్దని మూడేళ్లుగా పేదలకు ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రతి వ్యక్తికి ఐదు కిలోలు ఇవ్వడం జరుగుతుంది. అలాగే రామగుండం ఎన్టిపిసి ద్వారా 8500 కోట్లతో 4000 మెగావాట్ల ధర్మాలు విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేశారు. ప్రజా వైద్యం కోసం బీబీనగర్ లో ఎయిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించారు. పల్లె నుంచి పట్నానికి అక్కడి నుండి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్డును మంజూరు చేసిన ఘనత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే సికింద్రాబాద్ విశాఖపట్నం వందేమాతరం రైలు ప్రారంభించడం కావడంతో వేలాది మంది ప్రయాణికులకు తక్కువ సమయంలో తమ గమ్యానికి చేరుకునే అవకాశం లభించింది తొమ్మిదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ అవినీతి కుటుంబ పాలన సాగుతుంది రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులుస్తున్నప్పటికీ ఏమి ఇవ్వడం లేదని ప్రజల్లో విషం నింపే ప్రయత్నం చేస్తున్నారు ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో మాత్రమే అభివృద్ధి పనులు చేస్తూ స్వార్థపూరిత రాజకీయాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుంది సీఎం కేసీఆర్ నిరుద్యోగ భృతి వాగ్దానం చేసి యువతకు అన్యాయం చేస్తున్నారు 317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు అందకుండా చేస్తున్నారు రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా గ్రానైట్ మాఫియా లిక్కర్ మాఫియా లాంటి అన్నిట్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో సహా మంత్రులు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు ప్రత్యక్ష ప్రమేయం ఉంది. ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా బండి సంజయ్ కుమార్ గారు ప్రభుత్వ ఆగడాలు నియోజకవర్గంలో మంత్రులు ఎమ్మెల్యే ఎంపీలు చేస్తున్న దురాగతాలను ఎప్పటికప్పుడు ఎండగాడుతున్నారు. ఉద్యోగుల కోసం నిరుద్యోగ దీక్ష రైతు కోసం రైతు దీక్ష 315 జీవ సవరణ కోసం జైలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన ఇంటర్ విద్యార్థుల తరపున పోరాటం వరి ధాన్యం కొనుగోలు కోసం ఐకెపి సెంటర్ల సందర్శన ఒకటి కాదు రెండు కాదు ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ ప్రత్యక్ష ఉద్యోగం చేసింది 22 మంది ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యల విషయంలో బిజెపి రాజీలేని పోరాటం చేసింది ఇలా ప్రజల కోసం ఉద్యమిస్తే బిజెపి శ్రేణులైన యువమోర్చా ఎస్సీ మోర్చా మహిళా మోర్చా ఓ బి సి మోర్చా నాయకులపై పోలీసులతో దాడి చేయించి ఆసుపత్రి పాలు చేస్తున్నారు అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, కోరుట్ల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనికేల నవీన్, కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు సునీత వెంకట్, కౌన్సిలర్లు మర్రి పోచయ్య, కోయల్కర్ స్రవంతి, మార్గం మారుతి, కె. రాజు, సుంకిటి విజయ్, ఆర్మూర్ రంజిత్ రమేష్ యాదవ్, కొల్లేపు శ్రీనివాస్, లోలాపు అనిల్, కోయ్యాల లక్ష్మణ్, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గ బూత్ కమిటీ సమ్మేళనం

● **పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**కాటారం ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి ప్రారంభించిన ప్రజా చైతన్య యాత్ర మొదటి విడత ముగింపు సభలో మంథని బూత్ కమిటీ సమ్మేళనంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మరియు వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.... దేశంలోనే పెద్ద కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందని కాళేశ్వరం నీళ్లు కెసిఆర్ ఫామ్ హౌస్ కి వెల్లుతున్నాయి. అని డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు కానీ ప్రగతి భవన్ కట్టుకున్నాడు. హామీలను నెరవేర్చని కెసిఆర్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అని అన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.... మంథని గడ్డపై బీజేపీ జెండాను ఎగురవేయాలి. ఆనాడు నక్సలైట్లు భయపెట్టిన ఇప్పుడు పోలీసులు భయపెట్టిన బిజెపి యాత్రలు ఆగవు



కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్ రావు కోట్ల సంపాదించుకున్నాడు బిజెపి పేరు చెప్పి సింగరేణి నీ కెసిఆర్ ప్రైవేటీకరణ చేస్తే ఊరుకునేది లేదు సింగరేణి కెసిఆర్ సర్కారుకు ఏటీఎం అయింది అని అన్నారు దేశం కోసం ధర్మం కోసం జైలుకు వెళ్లినవాడినీ సామాన్య కార్యకర్తగా ఎవరి అండదండలు లేకుండా ఎదిగిన వ్యక్తిని నేను బిజెపి పైరవిలు కుటుంబాలపార్టీ కాదు సామాన్య కార్యకర్త అయిన మోడీ ప్రధాని అయ్యిండు నీ బీఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ అయినా కొడుకు కూతురు కాకుండా వేరే వ్యక్తులను పార్టీ అధ్యక్షుడు చేసే ధైర్యం ఉందా కేసీఆర్ ఢిల్లీలో దీక్ష పేరుతో మందు తాగిన వ్యక్తి కేసీఆర్ తాగుబోతు ను ముఖ్యమంత్రిగా ఎలా ఎన్నుకున్నారని అని ఇతర రాష్ట్రల ప్రజలు అడుగుతున్నారు పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది వేలకోట్ల రూపాయలు నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తుంది. ఇవన్నీ తమే ఇస్తున్నట్లు బీ ఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటుందని అన్నారు. అడ్వకేట్ వామన్ రావు దంపతులకు హత్య కేసును ప్రభుత్వ మూసివేయాలని చూస్తుంది. బిజెపి ప్రభుత్వం వచ్చాక కేసును రీఓపెన్ చేసి హంతకులకు శిక్ష పడేలా చేస్తాము. కవిత దొంగ సార వ్యాపారం చేయడానికి డబ్బులు ఉన్నవి కానీ రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి మాత్రం డబ్బులేవట తెలంగాణలో మోటర్లకు మీటర్లు పెడతాం మాకు లోన్ ఇవ్వండి అని ప్రభుత్వం కేంద్రానికి ఉత్తరం రాశావు నువ్వు అసలు మనిషివి అయితే నిజం చెప్పు కెసిఆర్ నేను సవాల్ విసురుతున్న అని గాటు వ్యాఖ్యలు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం

**కోరుట్ల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** మున్సిపాలిటీ పరిధిలో 168,169,170 శక్తి కేంద్రం ఇంచార్జ్, బీజేపీ నాయకులు కలాల సాయి చంద్ అధ్వర్యంలో శుక్రవారము ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతితులుగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ, కోరుట్ల పట్టణ ఇంచార్జి జేఎన్ వెంకట్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్, బిడి కార్మికులకు పెన్షన్లు, ప్రమాదభీమా పథకాలు, కరోనా వాక్సినేషన్ డ్రైవ్, రేషన్ బియ్యం, కేసీఆర్ కిట్టు తదితర సంక్షేమ పథకాలలో కేంద్రం భాగస్వామ్యం గురించి తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల కుటుంబం చేస్తున్న అవినీతిని ప్రశ్నించారు. కోరుట్ల, మెట్ పల్లి పట్టణాలకు చెరో యాభై కోట్లు ఇస్తానని చెప్పి రెండు పట్టణాలకు కలిపి ఇరవై కోట్లు కూడ ఖర్చు పెట్టకుండా మిగితా సొమ్ము అవినీతి చేసారని మండిపడ్డారు. 168,169,170 బూత్ లలో సమస్యలను అడిగితెలుసుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, హైమస్ లైట్స్, డ్రైనేజీ సమస్యల గురించి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి వెంటనే సమస్యలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుకెందర్ గౌడ్, జిల్లా



కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్, కోరుట్ల ప్రధాన కార్యదర్శి మురళి, పోతుగంటి శ్రీనివాస్, కౌన్సిలర్ మడవేణి నరేష్, పిసరి నర్సయ్య, బూత్ అధ్యక్షులు కంటం ఉదయ్ కుమార్, పాతర్ల నర్సయ్య, సాడిగే మహేష్, చెట్లపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిగూడలో ప్రజా గోస - బీజేపీ భరోసా

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ లో ప్రజాగోస%--% బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనంద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.... ప్రజల సమస్యలను మరిచిన బీఆర్ఎస్ సర్కార్ రాబోవు ఎన్నికల సమయంలో నోట్లతో ఓట్లు కొనడానికి ప్రణాళికలు రచిస్తుందని, ప్రజలు ఈ సారి జాగ్రత్తగా ఉండాలని, గతంలో రెండుసార్లు చేసిన తప్పిదాలను మూడోసారి పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, పార్లమెంటరీ ఇంచార్జ్ టి. రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు హరినాథ్, సురేశ్, పవన్ పటేల్, కృష్ణ, ఎల్లకొండ శ్రీనివాస్, కుర్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## దివంగత కవయిత్రులల
## సంస్మరణ, కరపత్రం ఆవిష్కరణ

**జనగామ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న దివంగత కవయిత్రులు డాక్టర్ కందాళ శోభారాణి,బైరి ఇందిరల సంస్మరణ సభకు సంబంధించి కరపత్రాన్ని శుక్రవారం జనగామలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట



ఆవిష్కరించారు. ఆదివారం శాఖ గ్రంధాలయం ఆవరణలో మధ్యాహ్నం 1:00 గంటకు జరిగే ఈ కార్యక్రమానికి తెరసం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ వీరయ్య అధ్యక్షత వహిస్తారు. కేంద్ర గంధ్రాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారు. ప్రముఖ కవులు కోడం కుమారస్వామి, సాంబరాజు యాదగిరి స్మారకోపన్యాసం చేస్తారు. పానుగండటి రామమూర్తి, జి.కృష్ణ, రేణికుంట్ల మురళి, పెట్లోజు సోమేశ్వరాచారి, జీడి రమేష్ వక్తలుగా హాజరౌతారు. జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి సమన్వయ కర్త గా వ్యవహరించే ఈ సంస్మరణ సభకు సాహితి కారులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు ఎల్లటి తిరుపతి రెడ్డి కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కవులు పానుగంటి రామమూర్తి, జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, మసురం రాజేంద్రప్రసాద్, పానుగంటి వెంకట కృష్ణ, ఎం.డి. నజీర్, ఎం. శ్రీనివాసచారి, గరిదాసు మురళి, చింతకింది వేణు, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ధన్యవాద సభను
## విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**వేలేరు ఫిబ్రవరి 24 (ప్రజా మంటలు):** ఈనెల 27న వేలేరు మండలంలోని షోడాషపల్లి శివారులో నిర్వహించే రైతు ధన్యవాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. శుక్రవారం వేలేరు మండలం లోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో సభ నిర్వహణకు సన్నాహకం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...స్టేషన్ ఘన్ పూర్



నియోజకవర్గంలోని చిల్పూరు, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని ఎత్తైన గ్రామాలకు సాగునీరు అందించడం కోసం రూ.133 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు అయిన మూడు లిఫ్ట్ లకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. పీచర క్రాస్ రోడ్డు వద్ద శంకుస్థాపన, బహిరంగసభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్కార్ కు
## రోజులు దగ్గర పడ్డాయి

**ప్రజాగోస-బీజేపీ భరోసాలో మాజీమంత్రి మర్రి**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** ఎన్నికల సమయంలో కేవలం మాయమాటలు చెప్పి ప్రజలను ప్రలోభ పెడుతున్న బీఆర్ఎస్ పెద్దలకు రోజులు దగ్గర పడ్డాయని, రాబోవు ఎన్నికల్లో చిత్తుగా ఓడించడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి విమర్శించారు. ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా




సనత్ నగర్ డివిజన్ శ్యామలకుంట, జయప్రకాశ్ నగర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు ఆదాయం కలిగిన రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు తెచ్చి, దరిద్రంగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చే హామీలు, నగదుకు లొంగకుండా, సరైన నిర్ణయంతో ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విరూపాక్షతో విశ్వరూపం చూపే యత్నంలో సాయిధరమ్ తేజ్

మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ సినిమా థియేటర్లలోకి వచ్చి చాలా రోజులే అవుతోంది. 'రిపబ్లిక్' మూవీతో2021లో ప్రేక్షకుల ముందుకొచ్చి సాయి ధరమ్ తేజ్ ఆ తరువాత బైక్ ప్రమాదానికి గురి కావడంతో తను చేయాల్సిన సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం తీసుకోవాల్సి వచ్చింది. ఆరు నెలల విరామం తరువాత యాక్సిడెంట్ నుంచి కోలుకున్న సాయిధరమ్ తేజ్ మళ్లీ సెట్ లో అడుగు పెట్టారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. కార్తిక్ వర్మ దండు ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంయుక్తమినన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీకి 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీని ఏప్రిల్ 21న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. గత కొంత కాలంగా స్టార్ హీరోల లీక్ లోకి రావాలని విశ్వప్రయత్నాలు చేస్తున్న సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' మూవీతో పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ పై కన్నేశాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఇదిలా వుంటే ఇప్పటికే ప్రచార చిత్రాలతో అంచనాల్ని పెంచేసిన ఈ మూవీ పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కు మైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ ని మొదలు పెట్టింది. ఇందులో భాగంగా 'విరూపాక్ష' మూవీ కోసం ఓ రిస్కీ సీన్ లో ఎలాంటి డూప్ లేకుండా సాయి ధరమ్ తేజ్ చేసిన సాహసానికి సంబంధించిన గ్లిమ్స్ ని 'కరేజ్ ఓవర్ ఫియర్' పేరుతో మేకర్స్ విడుదల చేశారు. ఒక చిన్న చెరువు కట్ట.. పక్కనే పెద్ద లోయ..దానిపై ఎలాంటి డూప్స్ లేకుండా హండ్రెడ్ స్పీడుతో హీరో సాయిధరమ్ తేజ్ బైక్ ని నడిపారట. ఏ చిన్న తప్పు జరిగినా హీరో సాయి ధరమ్ తేజ్ చెరులో పడిపోవచ్చు.. లేదా లోయలో అయినా పడే ఛాన్సెస్ ఎక్కువ. యాక్సిడెంట్ నుంచి కోలుకున్న సాయి ధరమ్ తేజ్ తాను అనుభవించిన భయం నుంచి బయటపడాలన్న కృత నిశ్చయంతో టీమ్ డైరెక్టర్ ప్రొడ్యూసర్ డూప్ తో చేద్దామని వారించినా లేదు నేనే చేస్తాను.. నేనే చేయాలి అంటూ సాయిధరమ్ తేజ్ బిగ్ రిస్క్ చేశాడట. దీనికి సంబంధించిన వీడియోని 'కరేజ్ ఓవర్ ఫియర్' అనే పేరుతో విడుదల చేశారు. ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఇదిలా వుంటే ఇప్పటికే రికార్డు స్థాయిలో బిజినెస్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఏప్రిల్ 21న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కు రెడీ అవుతోంది.



**బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ...**

## రామ్ చరణ్ కు క్రిటిక్ ఛాయిస్

# సూపర్ అవార్డుల్లో నామినేషన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ క్రేజ్ ఇప్పుడు హాలీవుడ్ చేరింది. ఆర్ఆర్ఆర్ సినిమాలో అల్లూరి సీతారామరాజు పాత్రలో ఆయన నటన లెజెండరీ హాలీవుడ్ దర్శక నిర్మాత నుంచి విమర్శకులు ప్రేక్షకుల వరకు అందరినీ ఆకట్టుకుంది. రామ్ పాత్రలో నటన గురించి జేమ్స్ కామరూన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రత్యేకంగా ప్రస్తావించారంటే... చరణ్ పర్ఫామెన్స్ ఎంత ఎఫెక్ట్ చూపించిందనేది అర్ధమవుతుంది. ట్రిపుల్ ఆర్ సినిమాను రామ్ చరణ్ నటన మరో స్థాయిలో నిలబెట్టింది. అంతర్జాతీయ స్థాయిలో సినిమాకు నామినేషన్లు సాధించి పెట్టింది. ఇప్పుడు బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ క్యాటగిరిలో రామ్ చరణ్ కు నామినేషన్ లభించింది. ది క్రిటిక్స్ ఛాయిస్ అసోసియేషన్ రెండేళ్లుగా 'ది క్రిటిక్స్ ఛాయిస్ సూపర్ అవార్డ్స్' పేరుతో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు ఇస్తుంది. క్రిటిక్స్ ఛాయిస్ అవార్డ్స్ మూడో ఎడిషన్ లో ట్రిపుల్ ఆర్ సినిమాకు గాను బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ కేటగిరీలో రామ్ చరణ్ నామినేషన్ అందుకున్నారు. మార్చి 16న విన్నర్స్ డిటైల్స్ అనౌన్స్ చేస్తారు. గ్లోబల్ స్టార్ అంటే ఏమిటో రామ్ చరణ్ క్రేజ్ చూస్తే తెలుస్తుంది. ఇప్పుడు ఆయన వేసే ప్రతి అడుగు సంచలనం అవుతోంది. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో చెప్పులు లేకుండా నడవడం నుంచి అమెరికాలో దిగడం వరకు... ఆయన ప్రతి అడుగును అభిమానులు, ప్రేక్షకులు ఫాలో అవుతున్నారు. స్వామి మాలతో అమెరికా వెళ్లిన రామ్ చరణ్... అక్కడ ఆలయంలో మాల తీశారు. గుడ్ మార్నింగ్ అమెరికా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళితే... ఆయన్ను చూడటం కోసం అభిమానులు బారులు తీరారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉంటున్న రామ్ చరణ్ వ్యక్తిత్వం చూసి అమెరికన్లు కూడా అభిమానులు అవుతున్నారు. గుడ్ మార్నింగ్ అమెరికా షోలో సింపుల్ గా చరణ్ కూర్చున్న తీరు గురించి హోస్ట్ కూడా మాట్లాడారు. నెక్స్ట్ రామ్ చరణ్ చేస్తున్న మూవీస్ గురించి ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ భారీ సినిమా చేస్తున్నారు. హీరోగా ఆయన 15వ సినిమా అది. ఆ తర్వాత సానా బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా చేయనున్నారు.




## రాష్ట్రంలో పాలనాయంత్రాంగం

# నిర్వీర్యం అయిపోయింది

- **ఒక్క పోలీసు వ్యవస్థనే పనిచేస్తూ, అధికార పార్టీ నాయకులకు దాసోహం అంటుంది హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్.**


**జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** రాష్ట్రంలో పాలనా యంత్రాంగం నిర్వీర్యం అయిపోయిందనీ ఒక్క పోలీసు వ్యవస్థ మాత్రమే పనిచేస్తూ అధికార పార్టీ నాయకులకు దాసోహం అంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆరోపించారు. ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి దాంతో పాటుగా టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కౌన్సిల్ పదవికీ రాజీనామా చేసిన డాక్టర్ బోగ శ్రావణిని బిజెపి నాయకులు, హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జగిత్యాల లోని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావుతో పాటు మాజీ ఎమ్మెల్యే పొదిలి శోభక్క, మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముదిగంటి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్ కుమార్, పన్నాల తిరుపతి రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కటారి చంద్రశేఖర్ రావు, పార్టీ నాయకులు పడాల తిరుపతి తదితర పార్టీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పని చేయకుండా పోయిందని... ప్రభుత్వ పాలనా యంత్రాంగం నిర్వీర్యం అయిపోయిందని... కేవలం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ మాత్రమే పని చేస్తూ అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో నడుస్తూ... దాసోహం అంటుందని ఈటల రాజేందర్ ఘాటుగా విమర్శించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించకుండా, ప్రతిపక్ష పార్టీలే ఉండరాదన్న ధ్యేయంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇంకా ఎమ్మెల్యే వేధింపులు భరించలేక మునిసిపల్ చైర్ పర్సన్ పదవితో పాటు కౌన్సిలర్ కు బిఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేసిన శ్రావణిని బిజెపిలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. తమతో కలిసి పని చేయాలని శ్రావణి కి, ఆమె కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వెల్లడించారు.



# శరవేగంగా చంద్రముఖి-2 మూవీ షూటింగ్

**జ్యోతిక పాత్రలోకి వచ్చేసని కంగనా రనౌత్**


సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన హారర్ థ్రిల్లర్ 'చంద్రముఖి'. పి. వాసు డైరెక్ట్ చేసిన ఈ మూవీలో జ్యోతిక టైటిల్ పాత్రలో నటించి వెన్నులో వణుకు పుట్టించింది. నయనతార హీరోయిన్ గా నటించినా రజనీ సినిమాలో వున్నా కానీ జ్యోతిక తనదైన మార్కు నటనతోమొత్తం మార్కులు కొట్టేసింది. పెద్ద పెద్ద కళ్లతో హావ భావాల్ని పలికిస్తూ చంద్రముఖి పాత్రని అద్భుతంగా పోషించింది. 2005లో నటుడు ప్రభు కీలక పాత్రలో నటించి ఈ మూవీని నిర్మించారు. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి రజనీ కెరీర్ ని మలుపు తిప్పిన ఈ మూవీ విడుదలై దాదాపు పద్దెనిమిదేళ్లవుతోంది. మళ్లీ ఇన్నేళ్ల విరామం తరువాత ఈ మూవీకి సీక్వెల్ ని చేస్తున్నారు. 'చంద్రముఖి 2' పేరుతో రూపొందుతున్న ఈ సీక్వెల్ లో రాఘవ లారెన్స్ కథానాయకుడిగా నటిస్తుండగా కీలకమైన చంద్రముఖి పాత్రలో బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగన రనౌత్ నటిస్తోంది. లైకా ప్రొడక్షన్స్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీని పి.వాసు తెరకెక్కిస్తున్నారు. మహిమా నంబియార్ కూడా మరో పాత్రలో మెరవబోతోంది. వడివేలు కీలక పాత్రలో నటిస్తున్న ఈమూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. గత కొన్ని రోజులుగా రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుగుతోంది. ఫిబ్రవరి సెకండ్ వీక్ నుంచి కంగన ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటోంది. తనతో పాటు లారెన్స్ కీలక తారాగణం పాల్గొనగా దర్శకుడు పి. వాసు కీలక ఘట్టాలని చిత్రీకరించారట. ఇదిలా వుంటే తాజా షెడ్యూల్ ని ఈ గురువారం ప్రారంభించారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ రాఘవ లారెన్స్ సోషల్ మీడియా వేదికగా వడివేలు మరి కొంత మంది ఆర్టిస్ట్ లతో కలిసి వున్న ఫొటోలని అభిమానులతో పంచుకున్నాడు. వడివేలుతో కలిసి లారెన్స్ కామెడీ చేస్తూ ఇచ్చిన పోజ్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఇదిలా వుంటే చంద్రముఖి సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది జ్యోతిక నటన. మరి సీక్వెల్ లో ఆ పాత్రలో నటిస్తున్న కంగన రనౌత్ మళ్లీ జ్యోతిక మ్యాజిక్ ని రిపీట్ చేసి తనని మరిపిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీకి పద్మశ్రీ తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు.



# విలక్షణ నటుడు రావు రమేశ్

**హీరోగా వస్తోన్న మారుతి నగర్ సుబ్రహ్మణ్యం**

విలక్షణమైన విలనిజంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు దివంగత అలనాటి నటుడు రావు గోపాల్‌రావు. నటవారసుడిగా రావుగోపాలరావు లేని లోటును రావు రమేశ్ భర్తీ చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. తనదైన స్టైల్‌లో డైలాగ్స్ చెబుతూ ఆడియెన్స్ ను ఎంటర్‌టైన్ చేయడం ఈ టాలెంటెడ్ యాక్టర్‌కున్న ప్రత్యేకత. ఇప్పటివరకు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన రావు రమేశ్.. తనలోని మరో యాంగిల్‌ను చూపించబోతున్నాడన్న వార్త ఇపుడు ఇంట్రెస్టింగ్‌గా మారింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ సారి హీరోగా మెరువబోతున్నారు రావు రమేశ్. ఈ విలక్షణ నటుడు హీరోగా నటిస్తున్న చిత్రానికి మారుతి నగర్ సుబ్రహ్మణ్యం టైటిల్ ఖరారు చేశారు. హ్యాపీ వెడ్డింగ్ ఫేం లక్ష్మణ్ కార్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ స్టోరీతో రాబోతున్న ఈ చిత్రంలో రావు రమేశ్ మెయిన్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నారు. ఇంకో ఆసక్తికర విషయమేంటంటే అలనాటి అందాల తార ఇంద్రజ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. మార్చి నుంచి మారుతి నగర్ సుబ్రహ్మణ్యం రెగ్యులర్ షూటింగ్ షురూ కానుంది. పీబీఆర్ సినిమాస్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కు తోంది. ఈ బ్యానర్‌లో వస్తున్న రెండో చిత్రమిది. మరి రావు రమేశ్ హీరోగా ఆడియెన్స్ దగ్గర ఎలాంటి మార్కులు కొట్టేస్తారని తెలియాలంటే కొంత కాలం వెయిట్ చేయాల్సిందే.



# నాని దసరా మూవీ

**డీ గ్లామర్ పాత్రలో కీర్తి సురేశ్**

ఇండస్టీ నేపథ్యం ఉన్న కీర్తి సురేష్ చైల్డ్ ఆర్టిస్టుగా సినిమాల్లో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. మలయాళం సినిమ తో హీరోయిన్ గా కెరీర్ ను మొదలు పెట్టిన కీర్తి సురేష్ టాలీవుడ్ లో నేను శైలజ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. అందాల ఆరబోత చేయకుండానే ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న హీరోయిన్ కీర్తి సురేష్. తీవ్రమైన పోటీ ఉన్న సమయంలో కూడా స్కిన్ షో చేయకుండా సినిమాల్లో నటించి.. వరుసగా ఆఫర్లు దక్కించుకున్న ఘనత కూడా కీర్తి సురేష్ కు దక్కుతుంది. అలాంటి కీర్తి సురేష్ కెరీర్ గ్రాఫ్ కాస్త కిందకు జారినట్లుగా అనిపిస్తుంది. మహానటి సినిమా తర్వాత వరుసగా లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు అన్ని రకాల సినిమాలను చేసిన కీర్తి సురేష్ ఎక్కువగా ఎ÷-లాప్స్ ను చవి చూసింది. గత ఏడాది సర్కారు వారి పాట సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కీర్తి సురేష్ కు టాలీవుడ్ లో వరుసగా ఆఫర్లు దక్కలేదు. నానితో హీరోయిన్ గా దసరా సినిమాలో నటించిన కీర్తి సురేష్ మరో వైపు చిరంజీవి భోళా శంకర్ సినిమాలో చెల్లి పాత్రలో నటిస్తోంది. కీర్తి సురేష్ ఫ్యాన్స్ భోళా శంకర్ సినిమాపై కంటే కూడా నాని దసరా సినిమాపై ఆసక్తిగా ఉన్నారు. నాని దసరా సినిమాలో కీర్తి సురేష్ డీ గ్లామర్ రోల్ లో కనిపించబోతుంది. కీర్తి సురేష్ కూడా ఈ సినిమా పై చాలా నమ్మకం పెట్టుకుని ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే దసరా సినిమా తర్వాతే కొత్త సినిమాలకు కమిట్ అవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. దసరా సినిమా ఫలితాన్ని బట్టి కీర్తి సురేష్ పాత్రల ఎంపిక మరియు పారితోషికం విషయంలో నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కీర్తి సురేష్ ను ఒక దర్శకుడు సంప్రదించిన సమయంలో కాస్త సమయం కావాలని కోరినట్లు తెలుస్తోంది. దసరా సినిమా విడుదల అయిన తర్వాత మాత్రమే కొత్త సినిమాల విషయంలో నిర్ణయం తీసుకోవాలని భావిస్తుందని దీన్ని బట్టి అర్థం అవుతుంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com